www.quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 192 | బుధవారం, ఏప్రిల్ 03 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

# కెసిఆర్‌కు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా

- వేలాది పుస్తకాలు చదివినా తెలియకపోవడం ఆశ్చర్యమే
- పదేళ్ల తరవాత కెసిఆర్‌కు రైతులు గుర్తుకు వచ్చారా
- చనిపోయిన రైతుల వివరాలు తెలియచేస్తే పరిహారం చెల్లిస్తాం
- పదేళ్ల కెసిఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగింది
- ఫ్రస్టేషన్‌లో ఏమి మాట్లాడుతున్నాడో తెలియడం లేదు
- తుక్కుగూడ సభలో జాతీయ మేనిఫెస్టో విడుదల
- ఏర్పాట్లను పరిశీలించిన సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,(క్విక్ టుడే) :** వేలాది పుస్తకాలు చదివిన పెద్దమనిషి కెసిఆర్‌కు కరువు ఎలా వస్తుందో పుస్తకాల్లో చదవలేదా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అయితే కరువు పేరుతో రైతుల వద్దకు వెళ్లడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. పదేళ్ల తరువాత కేసీఆర్‌కు రైతులు గుర్తుకు వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని అంటున్నారని, కరువు ఎలా వస్తుందో తెలియదా అని అన్నారు. అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్ లో కేసీఆర్ మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కేసీఆర్ పరిస్థితి చూసి సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేసీఆర్ అంటున్నారని .. వర్షాలు ఎప్పుడు పడ్డాయో చెప్పాలన్నారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ కు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా అని సీఎం ప్రశ్నించారు. తుక్కుగూడలో ఈనెల 6వ తేదీన ఏఐసీసీ భారీ బహిరంగ సభకు ఎలాన్ చేసిందని.. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డితో పాటు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, మంత్రులు పరిశీలించారు. సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై నిర్వాహకులకు సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా వందశాతం పనిచేయాలని, ఆయన చేసిన సూచనలను ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలిపారు. 200 మంది రైతులు చనిపోయారని కేసీఆర్ అంటున్నారని.. నిజంగా చనిపోతే వివరాలు ఇస్తే నష్టపరిహార ఇచ్చి రైతులను అదుకుంటామని రేవంత్ ప్రకటించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ విధ్వంసానికి గురైందని ఆరోపించారు. కాంగ్రెస్ కు తెలంగాణ ప్రత్యేక స్థానం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తుక్కుగూడ జన జాతర సభకు ఖర్గే, రాహుల్, ప్రియాంక, ముఖ్య నేతలంతా వస్తున్నారని చెప్పారు. ఈ సభలో జాతీయ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేస్తామని తెలిపారు. అదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని సీఎం కోరారు. గతంలో ఆరు గ్యారంటీలను తుక్కగూడ సభలోనే ఇచ్చామని.. అందులో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణ

మిగతా 4లో...



## తెలుగు రాష్ట్రాల్లో భయపెడుతున్న ఎండలు

- రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- పలు ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటిపోగా, వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో .. పలు ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ.. ఇళ్ల నుంచి బయటికి రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే ముమ్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది.

మిగతా 4లో...

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సీరియస్

- కోర్టుకు వెళతానని హెచ్చరించిన కెటిఆర్



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతోనే తమ ఫోన్‌లను ట్యాపింగ్ చేశారంటూ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సంచలనం రేపుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వార్తలపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ నేతలు, మంత్రిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అవసరమైతే కోర్టుకు వెళ్తానంటూ హెచ్చరించారు. నాపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు, మంత్రి కొండా సురేఖ పై కోర్టు కు వెళ్తానని అన్నారు. న్యాయపరంగా నాపై చేస్తున్న అబద్ధపు ఆరోపణలు ఎదుర్కొంటానని తెలిపారు. నిరాధారమైన, మతిలేని ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు మంత్రి కొండా సురేఖ, కేకే మహేందర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లీగల్ నోటీసులు.. పరువు నష్టం దావాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాస్తవాలను సరి చూసుకోకుండా... ఇలాంటి వార్తలను ప్రచురించే మీడియా

మిగతా 4లో...

## ఖమ్మం, కరీంనగర్‌లపై వీడని ఉత్కంఠ

- ఖమ్మం విషయంలో పెరిగిన పోటీ
- కడియం కావ్యకు సీటుతో వరంగల్‌లో మారుతున్న సమీకరణాలు



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** వరంగల్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కడి యం కావ్యకు కేటాయించింది. అయితే ఖమ్మం విషయంలో మాత్రం ఎలాంటి స్పష్టత రావడం లేదు. ఇక్కడ పోటీ ఎక్కువగా ఉండడం కారణంగా చెబుతున్నారు. వరంగల్‌లో కావ్యకు సీటుతో సమీకరణాలు మారుతున్నాయి. ఈ మేరకు సోమవారం రాత్రి ఏఐసీసీ అధికారిక ప్రకటన చేసింది. భారాస అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆ అవకాశాన్ని వదులుకొని తండ్రి కడియం శ్రీహరితోపాటు కాంగ్రెస్‌లో చేరిన ఆమెకు అనుకున్నట్లుగానే సీటు కేటాయించారు.

మిగతా 4లో...

## కిషన్ రెడ్డితో ఒరిగిందేమీ లేదు

- తెలంగాణకు ఆయన చేసింది శూన్యం
- దానం నాగేందర్‌ను గెలిపించే బాధ్యత నాదే
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** సికింద్రాబాద్ ఎంపిగా, మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని అందుకే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ఈ దఫ గెలవడం అసాధ్యమని అన్నారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని అన్నారు. ఇదే సమయంలో కేంద్రమంత్రిగా ఉండి సికింద్రాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. సికింద్రాబాద్ ఎంపీగా దానం నాగేందర్‌ను గెలిపించడమే మా బాధ్యత అని వ్యాఖ్యలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాటపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ..'సభకు 10 లక్షల మందిని తరలిస్తాం. ఏప్రిల్ ఎనిమిదో తేదీన నాంపల్లిలో ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుంది. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. భువనగిరి, నల్లగొండలో ఖచ్చితంగా గెలుస్తాం. సికింద్రాబాద్‌లో కూడా దానం నాగేందర్‌ను గెలిపిస్తాం. దానం గెలుపు బాధ్యత మాదే. తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా ఈసారి గెలిచాం. బీఆర్ఎస్ పార్టీది కుటుంబ పాలన. మాజీ

మిగతా 4లో...

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

- రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- 2లక్షల రుణమాఫీ ఏమయ్యిందో చెప్పాలి - కరీంనగర్ రైతుదీక్షలో ఎంపి బండి సంజయ్



**కరీంనగర్,(క్విక్ టుడే) :** కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతుల ను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ లో ఆయన రైతు దీక్ష చేపట్టారు.

మిగతా 4లో...

## అరుంధతిలో పశుపతిలా చంద్రబాబు

ప్రతి ఇంటికీ మంచి చేశాం..కనుకనే...

మదనపల్లి సభలో వైకాపా అధినేత జగన్

4



## బిఆర్ఎస్‌ను వీడడం బాధగానే ఉంది

- ఇచ్చిన అవకాశాలను ఎక్కడా దుర్వినియోగం చేయలేదు
- కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి స్పష్టీకరణ

4

## రూ. 6.90 లక్షల విలువైన నాటు సారా, నల్ల బెల్లం స్వాధీనం

### నల్లగొండ జిల్లా ఎక్సైజ్ అధికారి బి సంతోష్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (క్విక్ టుడే)** : తెలంగాణ స్టేట్ టాస్క్ ఫోర్స్ మరియు నల్గొండ ఎక్సైజ్ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలోని నల్లగొండ నకిరేకల్ చండూరు నాంపల్లి దేవరకొండ మిర్యాలగూడ హాలియా సంబంధించిన ఎక్సైజ్ ఇన్స్పెక్టర్స్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కానిస్టేబుల్స్ పాల్గొనడం జరిగింది. ఈ దాడుల్లో రూ. 6.90 లక్షల విలువైన నాటు సారా, నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. 150 లీటర్ల నాటు సారా,3800 లీటర్ల బెల్లం పానకం, 490కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక, 2900 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని వీటి విలువ రూ.6,90,830 విలువ ఉంటుందని తెలిపారు. ఎవరైనా నాటు సారా మత్తు పదార్థాలకు సమాచారం ఉన్నట్లయితే 08682 224271 కాల్ చేసి తెలుపగలరని అన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (క్విక్ టుడే )** : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం ముస్లీం సోదరులకు నల్గొండలోని పోలీస్ ఆడిటోరియంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆయన తనయుడు, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చ్కైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలకు ఫ్రూట్స్ తినిపించారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " యావత్ దేశం ప్రశాంతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. పాలస్తీనా –ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం సద్దుమణిగి శాంతి నెలకొనలని ఆయన చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం భారతదేశమని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు. అలాగే గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ " ఇఫ్తార్ విందులో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా జీవించాలని ఆయన తెలిపారు.

## ఏబీవీపీ రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024, పోస్టర్ ఆవిష్కరణ నల్లగొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 2 (క్విక్ టుడే ) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024 కి సంబంధించిన పోస్టర్స్ స్థానిక నాగార్జున డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ ఏబీవీపీ అంటే కేవలం ధర్నాలు రాస్తారోకలే కాకుండా విద్యారంగ సమస్యలపై నిత్యం పోరాడుతూ విద్యార్థులను చైతన్య పరుస్తామన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, వారిలో ఉన్న కళనైపుణ్యాలను కూడా వెలుగు లోకి తీసుకు రావాలి అని ఉద్దేశంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రీయ కళామంచ్, "సింగిడి" పేరుతో ప్రతీ సంవత్సరం ఎంతో మంది విద్యార్థి కళాకారులను వెలుగులోకి తీసుకు రావడం జరుగుతుందన్నారు. సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 20,21 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వారి కళానైపుణ్యాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024 పేరుతో విద్యార్థుల ముందుకు తెచ్చామన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. నగర సంఘటన మంత్రి వేణు, కళాశాల అధ్యక్షులు శివ, చందు , కార్తిక్,శంకర్, ప్రణయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో దోషులు బయటపడాలి

### నయీం డైరీ దొంగలను పట్టుకోవాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ డిమాండ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్2:** రాష్ట్రంలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరెవరు ఉన్నారో తెలియాలన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎవరెవరు ఏం మాట్లాడుతున్నారో రికార్డ్ చేసిందని ఆరోపించారు. ఇందులో ఇంకా చాలా అంశాలు బయటకు రావాలన్నారు. రాజకీయ నాయకులు, బిజినెస్ మ్యాన్‌ల ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో అసలు సూత్రధారులు ఎవరు అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఇప్పటికే పలువురు అధికారులు అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ సీనియర్ నేత తెలిపారు. నయీం అనే గ్యాంగ్ స్టర్ గతంలో కోట్ల రూపాయలు, భూములు కాజేశారని... నయీం మరణం తర్వాత అక్కడ దొరికిన డబ్బులు ఏమయ్యాయని ప్రశ్నించారు. సిట్ అధికారిగా నాగిరెడ్డి ఉన్నారన్నారు. పేదల భూములు నయీం లాక్కున్నారని.. అవి ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వీటిపై విచారణ జరిపితే ఆ భూములను పేద ప్రజలకు ఇవ్వొచ్చని సూచించారు. నయీం డబ్బులు ఏమయ్యాయో ఎవరు చెప్పలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌ను ప్రభుత్వం ఎలా సీరియస్‌గా తీసుకుందో .. నయీం డబ్బులు, ఆస్తులు ఏమయాయ్యో విచారణ జరపాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డిని ఇటీవల కలిశానని.. ఖమ్మం లోక్‌సభ సీటు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. రాజీవ్ గాంధీతో అక్కడే తిరిగానని గుర్తుచేశారు. ఖమ్మం టికెట్ తనకిస్తే మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా.. దానికి కట్టుబడి ఉంటానని వీహెచ్ స్పష్టం చేశారు..

## మత్తు పదార్థాలకి దూరంగా ఉందాం

# సమాజాన్ని కాపాడుదాం

### యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి


### నల్లగొండ జిల్లా ఎస్పి చందనా దీప్తి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (క్విక్ టుడే ) :** జిల్లాలో అక్రమ గాంజయి, డ్రగ్స్ రవాణా వినియోగం మీద ఉక్కు పాదం మోపుతు నిఘా పెడుతూ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పి చందన దీప్తి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు విడుదల చేసిన గంజాయి, కల్తీ కల్లుని నిర్మూలిద్దాం సమాజాన్ని కపాడుదాం అనే పోస్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి చందన దీప్తి మాట్లాడుతూ.. నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిది అని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం మన అందరూ పైన ఉన్నది అని అన్నారు. యువత తెలిసి తెలియక మత్తు పదార్థాల బారిన పడడం



వల్ల యువత యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని అన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు,ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. నిషేధిత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు.జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712671111 కి సమాచారం తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డిఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, డి.సి.అర్.బి డిఎస్పీ సైదా, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ, సిఐలు వెంకటయ్య,సైదులు, మహా లక్ష్మయ్య, ఏ.యస్.ఐ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.


PLOTS FOR SALE



JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE



INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# దళితులపై దాడి చేసిన ఈటల అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు

**-12 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు**
**-సీఎం రేవంత్ రెడ్డి డిజిపి రవిగుప్త ఈ విషయంలో చొరవ తీసుకోవాలి**
**-ఈటల దళిత బాధితుల సంఘం అధ్యక్షులు సంపత్ డిమాండ్**



**హైదరాబాద్, క్విక్ టుడే ప్రతినిధి :** సోమవారం ఉదయం హుజురాబాద్ ప్రాంతానికి చెందిన కొంతమంది దళిత బాధితులు ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో రాజ్యాంగబద్ధంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసుకొని మాట్లాడుతుండగా.. హుజురాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మల్కాజ్గిరి పార్లమెంట్ భాజపా అభ్యర్థి ఈటల రాజేందర్ అనుచరులు ఉప్పల్ ప్రెస్ క్లబ్ లోనే మీడియా వ్యవస్థపై దాడి చేస్తూ విలేకరుల ముందే తిప్పారపు సంపత్ అండ్ వారి బృందంపైన కుర్చీలతో, మైకులతో, రాళ్లతో వరంగల్ హైవే పైన ఉరికించి, ఉరికించి దాడి చేసిన వైనం నెలకొంది. ఈ మేరకు కొద్దిసేపటి తర్వాత తేరుకున్న హుజురాబాద్ ఈటల దళిత బాధితుల సంఘం అధ్యక్షులు తిప్పారపు సంపత్ వారి బృందం ఉప్పల్ రింగ్ రోడ్ లోని ఏసిపి, సీఐ, పోలీసులను ఆశ్రయించి దరఖాస్తు చేసుకున్నారు. వెంటనే స్పందించిన మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి, హౌస్ ఆఫీసర్ ఎలక్షన్ రెడ్డిలు విచారణ చేపట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తి అయినా, ఎక్కడైనా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడే హక్కు ఉందని, ఒక ప్రెస్ క్లబ్ లో మీడియా వ్యవస్థపై దాడి చేస్తూ, ఎలక్ట్రానిక్ మీడియా లోగోలను పగలగొట్టి, వాటితో దాడి చేస్తూ, కుర్చీలతో దాడి చేస్తూ, వరంగల్ హైవే రోడ్డుపై ఉరికించి, ఉరికించి కొట్టిన ఆడియో వీడియోలు చూస్తే ఎంత భయంకరంగా హుజురాబాద్ దళితులపై దాడి జరిగిందో పోలీసులు అర్థం చేసుకొని దాడి చేసిన భాజపా అభ్యర్థి ఈటల రాజేందర్ అనుచరులు 12 మంది అండ్ అదర్స్ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. A1 గా గోనే శ్రీకాంత్,A2 గా రేవల్లి రాజు, A3 గా దేవేందర్ రెడ్డి,A4 గా తెలంగాణ సంపత్,A5 గా బాలచందర్, 6 గా తాళ్లపల్లి లింగం, A7 గా కార్తీక్,A8 గా మురళీకృష్ణ,9 గా వై యాదగిరి, A10 గా ఎస్ చంద్రయ్య, A11 గా లఖాన్ దత్త సాయి, A1 గా ఫనిదర్ అండ్ అదర్స్ పైన ఎస్సీ ఎస్టీ అడ్రసిటీ కేసు నమోదు చేశారు.

ఈ మేరకు తిప్పారపు సంపత్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే, మంత్రి, మల్కాజిగిరి భాజపా పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఒక కరుడుగట్టిన బీసీ వేషగాడు అని, ఆయన ఒళ్లంతా విషం చిమ్మే విషసర్పం లాంటివాడని, హుజురాబాద్ నియోజకవర్గంలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా చేసిన ఆయన పల్లెలకు గాని పట్టణాలకు గాని ఆ పరిధిలో నివసిస్తున్న నిరుపేద దళిత గిరిజన బీసీలకు గాని చేసిందేమీ లేదన్నారు. దళితుల భూములను కబ్జాలు చేసి, దళితులపైన నేరపూరితమైనటువంటి పీడి యాక్ట్ కేసులు బనాయించి, పెద్ద పాపయ్యపల్లేకు చెందిన 12 దళిత కుటుంబాలను సుమారు 63 రోజులు జైల్లో పెట్టిన సంఘటన గుర్తు చేశారు. ఈటల దళిత బాదిత సంఘం ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయగా, ఈటల అనుచరులు మీడియా వ్యవస్థపై దాడి చేస్తూ, మైకులతో, కుర్చీలతో మాపై దాడి చేసి వరంగల్ హైవే పైన ఉరికించి కొట్టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిజిపి రవి గుప్త, మంత్రివర్గం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

## సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ లో మాయమవుతున్న ఖనిజ సంపద!

**ఇంటి దొంగలపై కొరవడిన సెక్యూరిటీ నిఘా!**
**సింగరేణి ఖనిజ సంపద గోడౌన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్న కార్మికులు**

**పినపాక, ఏప్రిల్ 2, క్విక్ టుడే న్యూస్ :** సింగరేణి ప్రైవేటు కంపెనీల కాంట్రాక్టర్లకు సంబంధించి లక్షల విలువచేసే ఐరన్ మరియు ఖనిజ సంపదలను ప్రైవేట్ వాహనాలలో అందరి ప్రోద్బలంతో బయటికి దారి మళ్లించి ఇనుము కోట్లలో అమ్ముకున్న రోజులు అందరికీ తెలిసిందే. అయినా సంబంధిత అధికారులు దొంగతనం జరిగినప్పుడల్లా తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించారు తప్ప కఠిన చర్యలు తీసుకోకపోవడం దొంగతనాలకు తావిచ్చిందని పలువురు అనుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో మణుగూరు ఏరియా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓసి గనులలో బొగ్గు, మట్టి వెలికితీత ప్రక్రియలో భాగంగా మందు గుండు సామాగ్రి అత్యంత ముఖ్యమైన ఖనిజం, దీనికై చుట్టూ ప్రహరీ గోడ పకడ్బందీ సెక్యూరిటీ, శత్రు దుర్భేధ్యమైన బందోబస్తు ఉన్న భవన సముదాయాలలో సామాగ్రి భద్రంగా ఉంటుందనే ఆలోచనతో ఏరియాకి చెందిన పలువురు సింగరేణి సివిల్ కాంట్రాక్టర్లు, అధికారుల అనుమతితో సామాగ్రి గోడౌన్ లో భద్రపరుచుకుంటారు. ఈ క్రమంలో సంబంధిత మందు గుండు సామాగ్రి మిక్సింగ్ రవాణా ఫిల్లింగ్ టెండర్ ఒక ప్రైవేటు మ్యాన్ పవర్ సప్లై కాంట్రాక్టర్ కి దక్కింది. అతని వద్ద పనిచేసే ఒక నోరున్న సూపర్వైజర్ గోడౌన్ లో భద్రపరిచిన సివిల్ కాంట్రాక్టర్లకు చెందిన అట్టి సామాగ్రిపై కన్ను పడి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల కళ్ళు కప్పి అందిన కాడికి సంస్థకు చెందిన ప్రైవేటు వాహనంలో సొంత గూటి నిర్మాణ పనులకు తరలిస్తున్నాడని తెలుస్తోంది. విషయం కాస్త బయటకు పోక్కి ఒక పత్రికలో వార్త వచ్చినప్పటికీ కూడా ఎందుకో




సదరు సూపర్వైజర్ పై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల విమర్శలకు తావిస్తోంది, గతంలో కూడా సింగరేణి క సంబంధించి లక్షల విలువచేసే ఐరన్ సామాగ్రి బయటకు తరలి పోతుందని దారిన పోయే దానయ్యాలు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు సమాచారం ఇచ్చినా కూడా అధికారులు చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. తప్పులు చేయడానికి అలవాటు పడిన వ్యక్తులు భవిష్యత్తులో సింగరేణి కి చెందిన కోట్ల విలువచేసే సామాగ్రినీ కూడా దొంగిలించరని గ్యారెంటీ ఏమున్నదని పలువురు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, చర్యలు తీసుకోవాలని, అలాగే లక్షలు విలువ చేసే సామాగ్రిని ఇంటి దొంగలు దోచుకుపోకుండా అరికట్టాలని, ముఖ్యంగా సెక్యూరిటీ విభాగం ఇకనుంచి అయినా కంటికి రెప్పలా సింగరేణి ఖనిజ సంపదను కాపాడాలని కార్మికులు ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## కెటిఆర్ నోటీసులకు భయపడేది లేదు - మంత్రి కొండా సురేఖ వ్యాఖ్య

**వరంగల్,ఏప్రిల్2:** కేటీఆర్ వ్యాఖ్యలకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్నారు. లీగల్ నోటీసులు ఇచ్చినా ఎదుర్కొంటామని అందుకు సిద్దంగా ఉన్నామని చెప్పారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే విచారణలో తేలితే తప్పని సరిగా శిక్షకు అర్హులేనని చెప్పారు. కేటీఆర్ భయంతో ఏదేదో దిగజారి మాట్లాడుతున్నారని సురేఖ మండిపడ్డారు. కేటీఆర్ భాష మార్చుకుంటే మంచిదని.. సీఎం పైనా కేటీఆర్ వాడే భాష సబబేనా అని ప్రశ్నించారు. కవిత జైలులో జపమాలా కావాలని అడుగుతున్నారు. పదేళ్ల కాలంలో ఆమె మెడలో తాళి బొట్టు చూడలేదని.. జైలుకు వెళ్లిన తర్వాత తాళిబొట్టు గుర్తుకు వచ్చిందా అని సురేఖ ప్రశ్నించారు.

## తెలంగాణ సోషల్ మీడియా కో కన్వీనర్ గా అచ్చ నవీన్



**పినపాక, ఏప్రిల్ 2, క్విక్ టుడే న్యూస్ :** పినపాక నియోజకవర్గంలోని పినపాక మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అచ్చ నవీన్ ను తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అనుబంధ సంఘమైన తెలంగాణ సోషల్ మీడియా కో కన్వీనర్ గా నియమించినట్లు మంగళ వారం అచ్చ నవీన్ ఒక ప్రకటన లో తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో యువజన నాయకులుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తనకు తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కమిటీ నన్ను గుర్తించి నాకి బాధ్యతను అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసుల తనిఖీల్లో రూ.6.50 లక్షలు పట్టివేత



**పినపాక, ఏప్రిల్ 2, క్విక్ టుడే న్యూస్ :**
మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ కమలాపురం క్రాస్ రోడ్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇట్టే పుల్లారావు అనే వ్యక్తి దగ్గర ఐదు లక్షల రూపాయల నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే కమలాపురం ప్రాంతంలోని వేరొక చోట సమాచారం మేరకు కోట వెంకట అప్పారావు అనే వ్యక్తి దగ్గర కూడా తనిఖీల్లో భాగంగా లక్ష యాభై వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని సీఐ సతీష్ కుమార్, ఎస్ఐ రాజేష్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తెలిపారు.
ఈ తనిఖీల్లో ఎస్సై రాజేష్, హెడ్ కానిస్టేబుల్ రవి, సనై, షమీం. పాల్గొన్నారు.

## కరువుపై బండి ఢిల్లీలో ధర్నా చేయాలి

### మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్,ఏప్రిల్2:** రాష్ట్రంలో కరువు వచ్చిందని, వర్షాలు లేవని రైతులను ఆదుకోవాలని కేసీఆర్, బండి సంజయ్ లు ఇక్కడ దీక్ష చేసే బదులు మోదీ దగ్గర దీక్ష చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రైతుల సమస్య మీద దీక్ష చేస్తున్న బండిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కరీంనగర్ ఎంపీగా ప్రజా సమస్యలు పట్టించుకోని బండి సంజయ్ ఇప్పుడు రైతుసమస్యల మీద దీక్ష చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## లక్ష్మి దేవర ఆశీర్వాదం తీసుకున్న బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్





**చెన్నూర్, ఏప్రిల్ 2, క్విక్ టుడే న్యూస్ :** చెన్నూరు మండలం శివలింగపురం గ్రామము మదనం పోచమ్మ పోతురాజుల బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారు ముఖ్య అతిధిగా హాజరై మధునం పోచమ్మ పోతురాజు లక్ష్మి దేవర గుడిలో ప్రతేక పూజలు చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్ గారు చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ దుర్గం అశోక్ గారు అక్కల రమేష్ గారు తెలంగాణ నేతకాని మహార్ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యేసుకురి రాజమల్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం ఎల్లయ్య రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ గోగుల మదన్ కుమార స్వామి రాష్ట్ర యూత్ నాయకులు రాజ్ కుమార్ జైపూర్ మండలం యూత్ అధ్యక్షులు సెగ్గం సంతోష్ చెన్నూరు మండలం మాజీ అధ్యక్షులు ఆలం బాపు ఆధ్వర్యంలో మధునం పోచమ్మ బోనాలు దర్శించుకుని భక్తులందరికీ భారతీయ జనతా పార్టీ నుండి నేను పెద్దపల్లి పార్లమెంటు బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నాను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి భక్తులందరినీ కోరడం జరిగింది.

## అయిదుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

**అమరావతి,ఏప్రిల్2** రాష్ట్రంలో అయిదుగురు ఐపీఎస్ అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. ప్రకాశం, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జిల్లాల ఎస్పీలను వెంటనే బదిలీ చేయాలని రాష్ట ఎన్నికల సంఘం సీఈవో ఎంకే మీనాను ఆదేశించింది. ఆయా జిల్లాల ఎస్పీలను ఎన్నికలకు సంబంధం లేని పోస్టుల్లో నియమించాలని జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఈ ఆదేశాలను.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డికి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి ఈసీ సీఈవో మీనా పంపారు. ఇక ఆయా జిల్లాల ఎస్పీ పోస్టులకు ప్యానెల్ పంపాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువా, ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, అనంతపురం ఎస్పీ అంబురాజన్‌లపై సీఈసీ వేటు వేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవో ఇచ్చిన నివేదికతోపాటు ప్రతిపక్షాలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు.. ఈ ఎస్పీలపై సీఈసీ బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది. గుంటూరు రేంజ్ ఐజీ పాల్‌రాజ్‌ను సైతం ఎన్నికల విధుల నుంచి ఈసీ తప్పించింది.

## సహాయ ప్రిసైడింగ్ అధికారులకు షోకాజు నోటీసులు

**లోక్ సభ ఎన్నికల శిక్షణ తరగతులకు గైర్హాజరుపై జారీ**
**నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 2 (క్విక్ టుడే) :** లోకసభ ఎన్నికల శిక్షణ తరగతులకు గైర్హాజరైన ప్రిసైడింగ్ ,సహాయ ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన షో కాజ్ నోటీసులు జారీ చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన లోక సభ ఎన్నికల పిఓ, ఏ పి ఓ ల శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి మొత్తం 4740 మంది పిఓ, ఏపిఓలు హాజరు కావలసి ఉండగా, 4064 మంది మాత్రమే హాజరయ్యారని, 676 మంది శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైనట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా, వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధులకు నియమించబడిన ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా ఎన్నికల శిక్షణ తరగతులకు గైర్హాజరైన వారందరికి తిరిగి ఈ నెల 3 న తిరిగి శిక్షణను నిర్వహించడం జరుగుతుందని,ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా గైర్హాజరైన సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె వెల్లడించారు.





# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే

# చర్యలు తప్పవు

### ఎన్నికల ప్రచారంలో అనుమతి లేనిదే ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదు

### నల్లగొండ జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఎప్రిల్ 2. (క్విక్ టుడే )** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులు మరియు ఇతర సంఘాల నాయకులు ముందస్తు అనుమతి లేనిదే ఎలాంటి ర్యాలీలు,సభలు సమావేశాలు నిర్వహించరాదని ఎవరైన %వీజజ% ని ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పి చందన దీప్తి తెలిపారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ పార్టీలు సభలు,సమావేశాలు,ఊరేగింపులు నిర్వహించేటప్పుడు ముందస్తు దరఖాస్తు పెట్టుకొని దరఖాస్తులో తేది ప్రారంభ, సమయం, స్థలం, రూట్, ముగింపు సమయం రాయవలనని,నోడల్ అధికారి అనుమతి పొందిన తరువాత అనుమతులో ఉన్న నిబందల ప్రకారం ర్యాలీలు నిర్వహించ వచ్చని తెలిపారు .
ప్రచారాలకు ఉపయోగించే వాహనాలకు, మైక్ లకు గానీ ముందస్తుగా నోడల్ అధికారి అనుమతి పొందవలెను అని తెలిపారు.ఎన్నికల ప్రచారం ర్యాలిలో బాగంగా మూడు వాహనాలకు మాత్రమే వరసగా వెళ్ళుటకు అనుమతి ఉండునని, అంతకు మించి ఎక్కువ వాహనాలు ఉన్నప్పుడు ప్రతి మూడు వాహనాలకు కనీసం 100 మీటర్ల దూరంలో ఖాళీ ఉండే విధంగా వెళ్లవలనని సూచించారు.సభలు సమావేశాలు నిర్వహించి నప్పుడు నిర్ణీతకాల వ్యవధిలో నోడల్ అధికారి ఇచ్చిన అనుమతి ప్రకారం కచ్చితంగా పూర్తి చేయవలెనని, ఎట్టి పరిస్థితుల్లో రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ప్రచారాలకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు .ప్రభుత్వ స్థలాలు,విద్యాలయాలు,ప్రార్ధన మందిరాలలో సభలు,సమావేశాలు ప్రచారాలు నిర్వహించరాదు తెలిపారు .
ప్రచార వాహనాలకు అనుమతి పొందిన పత్రంను వాహన ముందు భాగంలో కనిపించే విధంగా అద్దానికి అతికించి వలనని ,అదేవిధంగా అనుమతిలో ఉన్న విధంగా మాత్రమే మైకులు అమర్చవలనని, ఎవరైనాపై నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయి అని అన్నారు.

# వరికి బోనస్ క్వింటాలకు

# రూ.500 ఇవ్వాలి

### ఎండిన పంటలకు ఎకరాకు 25వేలు నష్టపరిహారం చెల్లించాలి

### రైతుల పక్షాన బీఆర్ఎస్ డిమాండ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (క్విక్ టుడే ) :** వరికి బోనస్ క్వింటాలకు 500 ఇవ్వాలని,ఎండిన పంటలకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం, పంటలకు నీళ్ళు ఇవ్వాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, శాసన మండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి బి ఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్ల మోతు భాస్కరరావు లు డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ పక్షాన కలెక్టర్ కు వినతిపత్రంఇ వ్వడానికి వస్తే వారు అందుబాటులో లేకపోవ డంతో డిఆర్ఓ కు వినతిపత్రం సమర్పిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నీటి నిర్వహణ, విద్యుత్ వైఫల్యమే పంట నష్టం అన్నారు.కరువును నివారించే ప్రయత్నలు ప్రభుత్వం చేయడం లేదు అను విమర్శించారు. కేసీఆర్ పొలం బాట పట్టకే సర్కారు పంటల విషయంలో కళ్ళు తెరిచింది అన్నారు. రైతుల పక్షాన కేసీఆర్ మాట్లాడితే కాంగ్రెస్ నేతలు ముప్పేట దాడికి దిగుతున్నరు అన్నారు . ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చింది కరువు అన్నారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరా ఎండలేఅని, కాంగ్రెస్ వచ్చాకే పంటలు ఎందుతున్నాయిఅన్నారు .నీళు ళ ఉందగా ఇవ్వకుండా పంటలు ఎండగడుతున్నారుఅన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వండి.తక్షణమే రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలిఅని కోరారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మమ్మల్ని విమర్శించే హక్కు లేదు.విపక్ష నాయకుల ఇళ్లలోకి వెళ్లి పార్టీలో చేర్చుకునే శ్రద్ధ రైతులకు నీళ్ళు ఇవ్వడంలో లేదుఅన్నారు .ఇప్పటికైన ప్రభుత్వం రాజకీయాలు మాని రైతుల్ని ఆడుకోవాలి అనుకోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు రామచంద్రు నాయక్.. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి,కనగల్ ఎంపీపీ కరీం పాషా.. సింగిల్ విండో చైర్మన్లు..వంగాల సహదేవరెడ్డి, ఆలకుంట్ల నాగరత్నం రాజు, దోటి శ్రీనివాస్ లు.. నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, నారబోయిన బిక్షం, బకరం వెంకన్న, తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నల్గొండ తిప్పర్తి కనగల్ పార్టీ అధ్యక్షులు.. దేప వెంకట్ రెడ్డి పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదయ్య .. పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు. మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి,మెరుగు గోపి. నల్గొండ మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్.జి జంగయ్య. నాగరాజు విద్యార్థి నాయకుడు నాగార్జున.. తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమిద్దాం

### కె జి కె ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగని సీతారాములు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్2 (క్విక్ టుడే ) :** కే జి కే ఎస్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం కేంద్రంలో వై వి ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు . ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండా వెంకన్న చౌగానీ సీతారాములు మాట్లాడుతూ బహుజనుల ఆరాధ్య దైవం చత్రపతి శివాజీ సమకాలీకులు నిరంకుశ రాజరిక పాలనకు వ్యతిరేకంగా బడుగు బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతోపాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం తో గొప్పగా కీర్తించబడిన పాపన్న గౌడ్ చరిత్ర విగ్రహం లండన్ లో ప్రతిష్టాత్మకంగా క్రేమ్ బ్రిడ్జి యూనివర్సిటీలో భద్రపరిచి గౌరవీంపబడుతుంది అని అన్నారు. గత ప్రభుత్వము పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టిస్తా మని 3 కోట్ల రూపాయలను విడుదల చేసారు,కానీ పనులు పూర్తి కాలేదు అన్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వము ఆగస్టు18 జయంతి వరకు ట్యాంక్ బండ్ పై విగ్రహము ఏర్పాటు చేసి జయంతిని అక్కడే ప్రభుత్వం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ప్రకారం జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టి గెజిట్ విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ జీఎంపీస్ జిల్లా సహాయ కార్యదర్శి భవిష్యత్తు శంకరయ్య, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురారి మోహన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు చేర్కుపెద్దలు,కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పులఅంజయ్య జిల్లా నాయకులు గుడుకుంట్ల బుచ్చి రాములు గుడికుంట్ల రామకృష్ణ మాధగోని శ్రీనివాస్ జాల రమేష్ మాదా సైదులు పోలగోని వెంకన్న పోలగోని సత్యనారాయణ సముద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## కెసిఆర్‌కు కరువు ఎప్పుడు

నుంచి నేషనల్ మేనిఫెస్టో రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణ కంచుకోట అని నిరూపిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే... రాష్ట్రానికి జరిగే మేలును ఈ సభ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ సభలో మహిళలకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను తెలంగాణలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల కోడ్ రావడంతో పథకాలకు కొంత అంతరాయం కలిగిందని చెప్పారు. ఎన్నికల తర్వాత మిగతా హామీలను అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల తర్వాత అయినా మాజీ సీఎం కేసీఆర్ 'పొలం బాట' పట్టడం సంతోషమని చెప్పారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయినందుకు, కవిత జైలుకు పోయినందుకు కేసీఆర్‌ను చూస్తుంటే జాలి కలుగుతుందని అన్నారు. ఆయనకు ఏ సీజన్ ఎప్పుడు వస్తుందో తెలియదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పాపాలతోనే ఈ కరువు పరిస్థితులు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఆయనను పాపాల భైరవుడు అన్నా తక్కువేనని అన్నారు. ఆయన చేసిన పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలో వేయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధును వేయడానికి 10 నెలల సమయం తీసుకుందని చెప్పారు. 65 లక్షల రైతుల ఖాతాలో తాము రైతుబంధు వేశామని.. మిగిలింది 4 లక్షల రైతులేనని ఎన్నికలు అయిపోగానే వీరికి కూడా రైతు బంధు వేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ మొన్నటి పర్యటనలో జనరేటర్‌తో ప్రెస్‌మీట్ పెట్టి విద్యుత్ పోయిందని తమ ప్రభుత్వంపై నిందలు వేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తాము ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే తమను ఎక్కడికక్కడ అరెస్ట్‌లు చేశారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాము తలుచుకుంటే కేసీఆర్ బయటకు వెళ్లేవారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1500 కోట్లు ఉన్నాయని.. రైతులకు రూ.100 కోట్లు సహాయం చేయొచ్చు కదా అని చెప్పారు. ఎంపీ ఎన్నికల కోసమే కేసీఆర్ రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు. చనిపోయిన రైతుల వివరాలు ఇచ్చేందుకు కేసీఆర్‌కు 48 గంటల సమయం ఇస్తున్నానని అన్నారు. ఆ లోగా రైతుల వివరాలు ఇస్తే ఎన్నికల కోడ్ ముగియగానే రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కేసీఆర్ న్యాయమైన సలహాలు, సూచనలు ఇస్తే అమలు చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని వివరించారు.

## తెలుగు రా ష్ట్రాల్లో భయపెడుతున్న

ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయంటే సూర్యుడి విశ్వరూపం ఏ రేంజ్‌లో ఉందో అర్థంచేసుకోవచ్చు. ఒకవైపు ఎండలు దంచికొడుతుంటే, ఇంకోవైపు వడగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ తెలంగాణలో 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 37 మండలాలకు వార్నింగ్ ఇచ్చింది. అత్యవసరమైతే తప్ప, మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ఐఎండీ చెబుతోంది. ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది ఇప్పుడున్న ఉష్ణోగ్రతలు శాంపిల్స్ మాత్రమేనని, ముందుముందు ఇంకా పెరుగుతాయంటోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తోంది వాతావరణశాఖ. అందుకే అత్యవసరమైతే తప్ప, మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావొద్దని చెబుతోంది. తెలుగు రాష్ట్రాల్లో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. సాధారణం కంటే 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏపీలో మంగళవారం 37 మండలాల్లో వడగాల్పుల ముప్పు అధికంగా ఉంటుందని వెల్లడించారు. అటు, తెలంగాణలోని 15 జిల్లాల్లో వడగాల్పుల ముప్పు ఎక్కువగా ఉంటుందని ఐఎండీ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు అధికారులు అలర్ట్ జారీ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

సంస్థలకు కూడా లీగల్ నోటీసులు పంపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో తవ్వే కొద్దీ అనేక సంచలన విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ అయ్యారు. అలాగే ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన వెంటనే ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిర్ధారణ అయ్యింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేసే పనిలో పడ్డారు. మరోవైపు ప్రణీత్ రావుతో పాటు మాజీ అధికారి రాధాకిషన్ రావును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన రిమాండ్ రిపోర్టులో పోలీసులు సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ కోసం పోలీసులు డబ్బును తరలించడం.. ప్రత్యర్థి పార్టీలకు సంబంధించిన నగదును సీజ్ చేయడం వరకు ప్రభాకర్‌రావు 'స్పెషల్ ఆపరేషన్ టీమ్' విధులను రాధాకిషన్ వివరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును ఇంటెలిజెన్స్ చీఫ్(ఓఎస్‌డీ)గా నియమించడం గత ప్రభుత్వ పెద్దల వ్యూహాత్మక చర్య అని రాధాకిషన్‌రావు పేర్కొన్నట్లు దర్యాప్తు అధికారులు రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు.

## ఖమ్మం, కరీంనగర్‌లపై

దీంతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలోని 14 సీట్లకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం స్థానంపై కాంగ్రెస్‌లోని అన్నివర్గాలూ గురిపెట్టడంతో పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయానికి రాలేకపోతోంది. ఇప్పటివరకు ఈ స్థానం కోసం వరంగల్ మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ్‌కుమార్ పోటీపడుతున్నారు. తాజాగా అదే జిల్లాకు చెందిన ఓ మీడియా సంస్థ అధిపతి కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం. దీంతో ఈ సీటుపై నెలకొన్న ఉత్కంఠ మరింత ఎక్కువైంది. సీఈసీ సమావేశానంతరం రేవంత్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క.. కేసీ వేణుగోపాల్ ఇంటికివెళ్లి ఈనెల 6న తుక్కుగూడలో తలపెట్టిన కాంగ్రెస్ జనజాతర సభ సన్నాహక ఏర్పాట్లపై చర్చించారు. సభ నాటికి అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## కిషన్ రెడ్డితో ఒరిగిందేమీ లేదు

మంత్రి హరీష్‌రావు మాటలకు అర్థం లేదు. కేసీఆర్ చేసిన పాపాలకు వర్షాలు కూడా పడటం లేదు. కేసీఆర్ కేబుల్ బ్రిడ్జ్ వేసి హైదరాబాద్ అభివృద్ధి అంటున్నాడు. 40వేల కోట్లతో మూసి ప్రాజెక్టను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తాం. కేంద్రమంత్రిగా ఉండి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదు. ఎలాంటి అభివృద్ధి చేయలేదు. కిషన్ రెడ్డి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నాడు. అది సాధ్యం కాదు. కాంగ్రెస్ కచ్చితంగా 14 సీట్లు గెలుస్తుంది' అని కామెంట్స్ చేశారు. దానం నాగేందర్ మాట్లాడుతూ..'సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి కోమటిరెడ్డి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. రాబోయే ఎన్నికల్లో నేను గెలవడానికి అందరి సహకారం కావాలి. తుక్కుగూడ సభ విజయవంతం చేయడానికి సమావేశమయ్యాం' అని వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి, ఏప్రిల్ 2: తుక్కుగూడలో ఈనెల 6న బహిరంగ సభకు కాంగ్రెస్ సన్నాహాలు చేపట్టింది.

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే 'రైతు దీక్ష' చేపట్టినట్లు చెప్పారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిందన్నారు.కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్ వెంటనే బోనస్ ప్రకటించాలన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?. అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందిన పంట నీళ్లపాలైందన్నారు.

## బిఆర్ఎస్‌ను వదలడం బాధగానే ఉంది

### కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి స్పష్టీకరణ

**వరంగల్,ఏప్రిల్2:** బీఆర్ఎస్‌ను వదలడం తనకు బాధగానే ఉందని, ఆ పార్టీ తనకు చాలా అవకాశాలు ఇచ్చిందని, తనకు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయలేదని మాజీమంత్రి, స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కానీ తనపై ఆ నేతలు విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్‌లో చేరడాన్ని సమర్థించుకున్నారు. తాను స్థాయి దిగజారి మాట్లాడదలుచు కోలేదని అన్నారు. బీజేపీ ఆకృత్యాలను అడ్డుకోవడం ప్రాంతీయ పార్టీల వల్ల కాదని.. జాతీయ పార్టీతోనే సాధ్యమని.. అందుకే కాంగ్రెస్ పార్టీ లో చేరానని, అలాగే తన నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారానని కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడుతూ.. గత పదేళ్లుగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటిని నాశనం చేస్తోందని విమర్శించారు. దేశంలో ప్రతిపక్షాల నామరూపాలు లేకుండా చేసే విధంగా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పక్షంగా ఎన్నికైన ప్రభుత్వాలను దొడ్డిదారిన కూలగొట్టి, బెదిరించి, ఈడీ , సీబీఐ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురిచేస్తోందని తీవ్రస్థాయిలో ఆరోపించారు.

## అరుంధతిలో పశుపతిలా చంద్రబాబు

### మదనపల్లి సభలో వైకాపా అధినేత జగన్

**చిత్తూరు,ఏప్రిల్2:** ఏపీలో ఎన్నికల ప్రచారంలో వైకాపా అధినేత, సిఎం జగన్ దూసుకు పోతున్నారు. మేమంతా సిద్ధం పేరుతో వైసీపీ అధినేత జగన్, ప్రజాగళం పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు, వారాహి విజయభేరి పేరుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తూ జనంలోకి వెళ్లిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల హడావిడితారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో మదనపల్లిలో ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో పాల్గొన్న జగన్ టీడీపీ అధినేత చంద్రబాబుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అరుంధతి సినిమాలో పశుపతిలాగా చంద్రబాబు బయటికి వచ్చాడని, ఐదేళ్ల తర్వాత బయటికి వచ్చిన ఈ పసుపుపతి వదల బొమ్మాళీ అంటున్నాడని ఎద్దేవా చేశారు. అన్నారు. జగన్ ఎవడికి భయపడడని, 2019 లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చన ప్రభుత్వం మనదని అన్నారు.ఇప్పుడు ప్రతీ కార్యకర్త గడపకు వెళ్లి మా పార్టీకి ఓటు వేయండి అని అడుగుతున్నారు అంటే అది మన పార్టీ దమ్ము అని అన్నారు.99 మార్కులు తెచ్చుకున్న స్టూడెంట్ పరీక్షలకు భయపడతాడా అని,10 మార్కులు కూడా తెచ్చుకొని స్టూడెంట్ కు భయపడతాడా అని అన్నారు.


# కరువుపై బిఆర్ఎస్ ఎన్నికల రాజకీయం !

పార్లమెంటు ఎన్నికల ప్రచారం ఇప్పుడు కరువు, రైతుల చుట్టూ తిరుగుతుంది.తెలంగాణలోని పలు జిల్లాల్లో కరువు కోరలు చాస్తోంది. చాలా ప్రాంతాల్లో రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు అడుగంటుతుండటంతో పంటలపై ప్రభావం పడుతోంది. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ..విపక్ష బిఆర్ఎస్ ప్రచారం మొదలు పెట్టింది. ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సీరియస్‌గా దర్యాప్తు సాగుతోంది. అందులో కెసిఆర్, కెటిఆర్‌ల పేర్లు ఉన్నాయంటూ లీకులు వస్తున్నాయి. ఈ క్రమంలో తమ పాపాలను పక్కన పెట్టి ప్రజల దృష్టి మళ్లించడానికి, ఎన్నికల్లో లబ్ది పొందడానికి బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. తెలంగ్రాణలోనే కాదు..దేశం యావత్తూ కరువుతో అల్లాడుతోంది. కర్నాటకలో మంచినీటికి అల్లాడుతున్నారు. మేడిగడ్డ కుంగిపోవడంతో అందులో నీళ్లు నింపడానికి లేకుండా పోయింది. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపైనా, మేడిగడ్డ కుంగుబాటుపైనా విచారణ సాగుతోంది. దీనినుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కరువు కలిసి వచ్చిందన్న సంతోషంలో బిఆర్ఎస్ ఉంది. దీనికితోడు పార్టీలో ఉన్న నేతలు జంప్ అవుతున్నారు. టిక్కెట్ ఇచ్చినా మాకొద్దీ టిక్కెట్ అంటూ జారుకుంటున్నారు. ఈ స్థితిలో బిఆర్ఎస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. అందుకే పార్టీ మారిన వారిని చిల్లరగాళ్లు అంటూ విమర్శలు అందుకుంది. కరువు వస్తే నీళ్లు ఇవ్వడం లేదని, విద్యుత్ రావడం లేదనే పసలేని వాదనతో ప్రజల ముందుకు కెసిఆర్ ఆయన పరివారం బయలుదేరింది. ఇప్పుడు పంట చేతికి రావడంతో పాటు కొన్ని ప్రాంతాలలో పంటలు ఎండి పోయాయి. ఈఅంశాన్ని తెరపైకి తీసుకు వచ్చి కాంగ్రెస్‌కు అంటగట్టాలని బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. ఇప్పటికే ముఖ్యనేతలు ఎండిన పంటపొలాలను పరిశీలించారు. మాజీ సియం కెసిఆర్ మొన్నటికి మొన్న ఎండిన పంటపోలాలను పరిశీలించారు. అయితే నానా పాపాలు చేసిన బిఆర్ఎస్ తీరుపై అధికార పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.ఎందుకంటే ఇప్పటికే లోకసభ ఎన్నికల వేడి మొదలైంది.. నామినేషన్లకు గడువు రాకున్నా నేతలు తమ ప్రచార అస్త్రాలన్నీ బయటికి తీస్తున్నారు. ఇప్పుడు పలు ప్రాంతాలలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. మరో పదిహేను రోజులలో పంటలు చేతికి రానున్నాయి. అయితే కండ్ల ముందే ఈ సమస్య ఉండడంతో దీనిపైనే బిఆర్ఎస్ నేతలు దృష్టి పెట్టాయి. దీనిని ఓ సమస్యగా చేస్తే రాజకీయ లబ్ది పొందవచ్చన్న దురాలోచనలో ఆ పార్టీ ఉంది. బిజెపి ,బిఆర్ఎస్ పార్టీల నేతలు ఎండిన పంటపోలాలని పరిశీలించారు. ఈ రెండు పార్టీలు కూడా సాగునీటి సమస్యపై అందోళనలు నిర్వహించాయి. ఇప్పుడు రైతు సమస్యలపై మరింత ఫోకస్ పెట్టారు బిఆర్ఎస్ అధినేత, మాజీ సియం కెసిఆర్ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో పరిశీలనకి వెళ్తున్నారు. తొలివిడత జనగామ, సూర్యాపేట పర్యటనలు ముగియడంతో.. ఈనెల 5న కరీంనగర్ లోక్‌సభ పరిధిలో వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎండిపోయిన పంటపోలాలను పరిశీలించ నున్నారు. ఈ రెండు పార్టీలు రైతుల సమస్యల అధారంగానే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. 10 రోజులలో వరి ధాన్యం ఐకెపి సెంటర్లకి రావడం, అమ్మడం లాంటి కార్యక్రమాలు కొనసాగుతాయి. అయితే అదనంగా క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరెండు పార్టీలు గళం విప్పుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకి ధీటుగానే అధికార పార్టీ సమాధానం చెబుతుంది. గత సంవత్సరం సరియైన వర్షాలు లేకపోవడం, వేగంగా ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గిపోవడం కారణంగా కరువు ఏర్పడిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల వేళా ప్రతిపక్ష పార్టీలు రైతు సమస్యలపైనా మాట్లాడుతున్నాయని చెబుతున్నారు. గత ప్రభుత్వం కారణంగానే రైతు సమస్యలు మరింత పెరిగాయని కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ మూడు పార్టీలు రైతుల వైపే చూస్తున్నారు. అయితే రాష్ట్రంలో కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఇటీవలే విమర్శించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్న కేసీఆర్.. ఇది వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని మండిపడ్డారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి, కరెంటు లో వోల్టేజ్ సరఫరాకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేసీఆర్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటే ముందు ఎనిమిదేండ్లు తాము ఇవ్వగలిగినప్పుడు కరెంటు ఇప్పుడెట్ల మాయమైందని కేసీఆర్ ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మిషన్ భగీరథతో నీళ్లు అందించామని.. ఇప్పుడు మళ్లీ ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయని కేసీఆర్ ఆరోపించారు. ట్యాంకర్లు రావాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కరెంట్ వస్తూ పోతోంది కాబట్టే మోటార్లు కాలిపోతున్నాయన్నాయంటూ పేర్కొన్నారు. అసమర్థ కాంగ్రెస్ తెచ్చిన కరువంటూ కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలకు కౌంటరిచ్చారు తెలంగాణ మంత్రులు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితులకు కారణమన్నారు. అధికార, విపక్ష నేతల విమర్శలెలా ఉన్నా ప్రస్తుతం తెలంగాణలో భూగర్భజల మట్టం రోజురోజుకీ దిగజారుతూ గతేడాది కంటే మరింత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి విరుగుడు కనిపెట్టాలి. వాననీటిని ఒడిసి పట్టే చర్యలకు పూనుకోవాలి. చెరువును పూడికతీసి పునరుద్దరించాలి.

## చెప్పేది ఒకటి చేసేది మరొకటి

# ఇదే రాజకీయంలో కొత్త స్టైల్

### నిజాంపేట్ మున్సిపల్ ఎన్ఎంసి పరిధిలో ఆకుల సతీష్ ఆగడాలకు హద్దే లేదు : కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రనాయక్



రామచంద్రనాయక్



నిజాంపేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాళాలు, ప్రైవేట్ బిల్డింగ్ ల మీద ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అని భావించి అక్కడికి వెళ్లి ప్రెస్ మీట్ పెట్టడం ఎమ్మార్వోకి, కమిషనర్ కి కలెక్టర్ కి, పిర్యాదు చేయడం పదిమందిలో సతీష్ బాగా చేస్తున్నాడని అనిపించుకోవడానికి ఇలా చేస్తుంటాడని రామచంద్రనాయక్ అన్నారు. చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అన్న చందంగా ఉన్నాడని వాపోయారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ భవనాలు నిర్మిస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు ఆకుల సతీష్ గతంలో మున్సిపల్ కార్పొరేషన్ లో పిర్యాదులు ఇచ్చారు కదా, ఆ నిర్మానాలు ఎందుకు ఆగలేవు అని ప్రశ్నించారు? గతంలో మీరు కంప్లైంట్ ఇచ్చిన ఎ ఒక్క భవనం కూడా ఆగలేదు ఎందుకు? మీరు లాలూచీ పడ్డారా? లేదా? మీరు అక్కడ లాలూచీ పడ్డారు కాబట్టే ఆ నిర్మాణం ఆగకుండా పూర్తి అయ్యాయని అర్థమవుతుందని అన్నారు రామచంద్రనాయక్. ప్రగతి నగర్ ఎర్రకుంట చెరువు చాలాసార్లు కూలగొట్టించావు ఏమైంది ? ఇంకా కొనసాగుతూనే ఉంది అది ఎందుకు ఆగలేదు? 20వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ చెరువులో ఎఫ్.టి.ఎల్ ల్యాండ్ లో ఒక భవన నిర్మాణం జరిగింది. అప్పుడు నేను జిల్లా నాయకునిగా ఉన్నా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా అశోక్ ఉన్నారు. అప్పుడు మాతో ప్రెస్ మీట్ పెట్టించావు బిల్డింగ్ నిర్మాణం ఎందుకు ఆగలేదు? దాని మతులబ్ ఎంటి ? ఇలా చెప్పుకుంటూ పోతే శాంతాడంత లిస్టు ఉంది. ఏ ఒక్క అక్రమ భవనం కూడా ఆగలేదు మీరు ఆపగలిగింది ఒక్కటంటే ఒక్కటి చూపిస్తారా ? దీనిపై ప్రజలు, నాయకులు ఆలోచించాలన్నారు రామచంద్రనాయక్. ప్రభుత్వ సర్వే 186లో ఒక వ్యక్తికి ప్రభుత్వ భూమి కబ్జాచేసి భవనం నిర్మిస్తుంటే అక్కడి కాలనీ వాసులు హన్మంతారెడ్డిని తీసుకువచ్చి ఆరోజు ఆపలేదా ? కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరెవరు ఎన్నెన్ని ప్రభుత్వ భూములు కబ్జా చేసారో, వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరెవరు ఎంతెంత తీసుకున్నారో అంత కక్కిచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది హెచ్చరించారు. ఎవరైతే అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నారో ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

# 400 సీట్లు లక్ష్యంగా బిజెపి పావులు

### విపక్ష పార్టీలకు ఊపిరి సల్పని విధంగా కేసులు నిధులు లేక నీరసిస్తున్న కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్2:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు బిజీగా ఉన్నాయి. అధికారం కోసం ఎన్డీయే, ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. వరుసగా మూడోసారి విజయం సాధించి.. హ్యాట్రిక్ కొట్టే లక్ష్యంతో బీజేపీ దూసుకెళ్తోంది. అడ్డుగా ఉన్న విపక్ష పార్టీలను బొక్కలో తోసే ప్రయత్నాలు మరోవైపు చురుకుగా సాగుతున్నాయి. కేజ్రీవాల్‌ను ఇప్పటికే లోపలేశారు. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఊచలు లెక్కించేలా చేశారు. కాంగ్రెస్ మెడలు వంచి ఐటి కేసులతో ముప్పుతిప్పలు పెడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవకుంటే మరో ఐదేళ్లు ఆగాల్సి ఉంటుంది. విక్ష పార్టీలతో కలసి ఇండియా కూటమి ఏర్పాటు చేసినందున గెలుపు లక్ష్యంగా పోరాడుతోంది. అయితే నిధుల సమస్య కూడా తీవ్రంగా వెన్నాడుతోంది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడంతో పాటు.. 400 సీట్లను గెలుచుకోవాలనే లక్ష్యంతో బిజెపి వ్యూహాలను సిద్ధం చేస్తోంది. మరోవైపు ఓట్ల శాతాన్ని 50 శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 400 సీట్లు వచ్చినా బీజేపీ 50 శాతం ఓట్లను సాధించగలదా అనేది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. 400 సీట్లు ఒక పార్టీ సాధించడం ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యం గతంలో కాంగ్రెస్‌కు పోటీగా ఇతర పార్టీలు అంతగా ప్రభావం చూపించకపోవడంతో ఆ పార్టీ ఎక్కువ సీట్లతో అధికారాన్ని చేపట్టగలిగింది. అయితే దేశంలో 400కు పైగా సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ ఎప్పుడూ 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ తన లక్ష్యాన్ని ఎలా చేరుకోగలదా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. స్వతంత్ర భారత దేశంలో ఇప్పటివరకు 17 సార్లు లోక్‌సభ ఎన్నికలు జరగాయి. 10 సార్లు మాత్రమే పూర్తి మెజారిటీతో ఒకే పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది. కాంగ్రెస్ ఏడుసార్లు, బీజేపీ రెండుసార్లు, జనతా పార్టీ ఒకసారి పూర్తిస్థాయి మెజార్టీ సీట్లు గెలుపొందాయి. 7 సార్లు లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాలేదు. దేశంలో ఇప్పటి వరకు అత్యధిక సీట్లు, ఓట్లు 1984లో కాంగ్రెస్ పార్టీ సాధించింది. అదికూడా ఇందిర హత్యానంతరం రాజీవ్ పగ్గాలు చేపట్టినప్పుడు మాత్రమే సాధ్యం అయ్యింది. ఇందిరా గాంధీ హత్యానంతరం 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది. 415 సీట్లను గెలుచుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 50 శాతం దాటలేదు. ఇందిరా గాంధీ హత్య తర్వాత దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది, ఇది ఇప్పటి వరకు అతిపెద్ద రికార్డు. కాంగ్రెస్ 7 సార్లు పూర్తి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ఒక్కసారి కూడా 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ప్రస్తుతం బీజేపీ మాత్రం 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలవడమే కాకుండా 50 శాతం ఓట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2024 ఎన్నికల్లో తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు బీజేపీ అన్ని విధాలా ప్రయత్నిస్తోంది.

50 శాతం ఓట్లు దాటాలంటే బీజేపీకి 2019 కంటే 12 శాతం అధికంగా ఓట్లు రావాలి. దీనికోసం ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు చిన్న పార్టీలతో బీజేపీ చేతులు కలిపింది. ఇప్పటి వరకు ఉత్తరాదిలోనే అత్యధిక సీట్లు సాధించిన బిజెపి ఇప్పుడు దక్షిణాదిలో కూడా సీట్లు సాధించేలా పొత్తులకు శ్రీకారం చుట్టింది. అయోధ్యతో కొంత మార్పు వచ్చిందని భావిస్తోంది. ఈ ఎన్నికల్లో కమలం పార్టీ తన లక్ష్యాన్ని చేరుకుంటుందా లేదా అనేది జూన్4న తేలిపోనుంది.

# జనసేనలో వాలిన నేతలకే ప్రాధాన్యం

### తెలివిగా వచ్చి టిక్కెట్లు దక్కించుకుంటున్న నేతలు వసలవచ్చిన వారితో నిండిపోతున్న జనసేన



**అమరావతి:**అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏపీ పాలిటిక్స్ రసవత్తరంగా మారతున్నారు. పొత్తుల్లో భాగంగా పలువురికి టిక్కెట్లు దక్కలేదు. దీంతో ఎక్కడా టిక్కెట్లు దక్కని వారు ఎదుటి పార్టీలో చేరి టిక్కెట్లు దక్కించుకుంటున్నారు. కండువా మారిస్తే టికెట్ గ్యారంటీ. పారాచూట్ నేతలు భారీ సంఖ్యలో జనసేనలో చేరిపోతున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను తన్నుకు పోతున్నారు. దిగుమతి అవుతున్న నేతలతో ఉన్న నేతలు పరేషాన్ అవుతున్నారు. కండువా మార్చితే టిక్కెట్ ఖాయమని తేలిపోతోంది. ముఖ్యంగా టీడీపీ నుంచి జనసేనలో చేరుతున్న నేతలకు టికెట్‌పై అభయం దొరుకుతోంది. వైసీపీ నుంచి కూడా జనసేనలోకి జంప్ కొట్టి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు దక్కించుకున్నారు కొందరు నేతలు. పొత్తులో భాగంగా 21 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లను జనసేనకు కేటాయించారు. జనసేన నుంచి చాలామంది నేతలు టిక్కెట్లపై ఆశలు పెట్టుకున్నా ..టీడీపీ, వైసీపీ నుంచి దిగుమతి చేసుకున్న నేతలే ఎక్కువగా టికెట్లు దక్కించుకున్నారు. జనసేనకు కేటాయించిన రెండు ఎంపీ స్థానాల్లో ఒకటి వైసీపీ నుంచి వచ్చి జనసేన కండువా కప్పుకున్న నేతకే దక్కింది. ఇక జనసేనకు కేటాయించిన 21 అసెంబ్లీ స్థానాల్లో కూడా మూడో వంతుకు పైగా సీట్లను టీడీపీ, వైసీపీ నుంచి వచ్చిన లీడర్సే దక్కించుకున్నారు. ఇది మొదటినుంచి జనసేననే నమ్ముకున్న నేతలకు మింగుడు పడకపోయినా, పొత్తు ధర్మం వాళ్లను చిత్తు చేస్తోంది.టీడీపీ నుంచి అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ ఆశించారు మండలి బుద్ధప్రసాద్. కానీ పొత్తులో ఆ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో టీడీపీ నుంచి జనసేనలో చేరిన మండలికి లైన్ క్లియర్ అయిందని సమాచారం. ఇక పాలకొండలో కూడా సేమ్ సీన్ కనిపిస్తోంది. పాలకొండ అసెంబ్లీ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో నిమ్మక జయకృష్ణ..టీడీపీని వీడి జనసేన కండువా కప్పుకున్నారు. ఆయనకు టికెట్ రావడం లాంఛనమే అంటున్నారు. అంతకుముందు సైకిల్ దిగి జనసేన కండువాను కప్పుకున్న పులపర్తి రామాంజనేయులు.. భీమవరం జనసేన అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఇక వైసీపీ నుంచి జనసేనలో చేరిన ఆరణి శ్రీనివాసులకు తిరుపతి అసెంబ్లీ టికెట్ దక్కింది. వాయిస్: జనసేన కండువా కప్పుకున్న వంశీకృష్ణకు టికెట్ దక్కింది. ఇక వైసీపీ నుంచి జనసేనలో చేరిన పంచకర్ల రమేష్ బాబు పెందుర్తి అసెంబ్లీ టికెట్ దక్కించుకున్నారు.

రైల్వే కోడూరు జనసేన అభ్యర్థి డాక్టర్ యనమల భాస్కర రావు కూడా వైసీపీ నుంచి పవన్ పార్టీలోకి దిగుమతి అయిన నేత. ఇక దశాబ్దానికి పైగా వైసీపీతో కొనసాగిన బాలశౌరి జనసేన నుంచి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. టీడీపీ, వైసీపీ నుంచి జనసేనకు అభ్యర్థులు సప్లయ్ అవుతున్నారు. పారాచూట్ నేతలకు టికెట్ గ్యారంటీ స్కీమ్.. గ్లాసు నేతలను పరేషాన్ చేస్తోంది.

# ఎపిలో స్కూళ్లకు 24 నుంచి వేసవి సెలవులు

### జూన్ 13 వరకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం


**అమరావతి,ఏప్రిల్2:** ఏపీలో ఎండలు మండుతున్నాయి. దీంతో ఏపీ ప్రభుత్వం స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటించేసింది. ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 13 వరకూ అంటే 50 రోజుల పాటు పాఠశాలలకు ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. మార్చి 18 నుంచి ఏపీ ప్రభుత్వం ఎండల కారణంగా ఒంటిపూట బడులను ప్రకటించింది. అప్పటి నుంచి ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఒంటిపూట ఒడులు నిర్వహిస్తున్నారు. కాగా.. ఏపీ వ్యాప్తంగా ఏప్రిల్ 23 నాటికి అన్ని తరగతుల విద్యార్థులకు పరీక్షలు పూర్తి చేసి.. 24 నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్నారు.

# ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవం

**హైదరాబాద్,ఏప్రిల్2:** 2008 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఆటిజమ్ పై 18 డిసెంబర్ 2007 న ఆమోదించిన ఒక తీర్మానం ద్వారా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించింది. ఈ వ్యాధితో బాధపడే పెద్దలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల జీవితాలను మెరుగు పరచి, వారికి తోడ్పాటును అందించడం కోసం ఈ తీర్మానాన్ని ఆమోదించారు. ఆటిజమ్ అంటే.. కొందరు పిల్లలు ఎవరితోనూ కలవకపోవటం, ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతుండటం, సరిగా మాట్లాడలేకపోతుండటం వంటి భిన్న లక్షణాలను కలిగి ఉంటే వారికి ఆటిజమ్ ఉన్నట్టు. ఆటిజమ్ భిన్న విభాగాలకు విస్తరించిన ఎదుగల సమస్య. దీన్నే పర్వేసివ్ డెవలప్మెంటల్ డిసార్డర్స్ అంటారు. వీరందరిలోనూ కొన్ని రకాల లక్షణాలు ప్రత్యేకంగా కనబడతాయి. కొన్ని అంశాల్లో ఎదుగుదల అస్తవ్యస్త మవుతుంది.గుర్తించేదెలా. మరీ చిన్నవయసులో.. అకారణంగా నిరంతరంగా ఏడ్వటం గంటల తరబడి స్తబ్దుగా ఉండటం.. తల్లి దగ్గరకు తీసుకుంటున్నా పెద్దగా స్పందించకపోవటం.. పరిచిత వ్యక్తులను చూడగానే నవ్వక పోవటం? తల్లిదండ్రులు రమ్మని చేతులు చాచగానే ఉత్సాహంగా ముందుకు రావాల్సిన పిల్లల్లో అలాంటి స్పందనలేవీ కనిపించకపోవటంకాస్త పెద్దవయసులో..? మిగతా పిల్లలతో కలవకపోవటం పిలిస్తే పలకకపోతుండటం.. పెరిగే కొద్దీ ఒంటరిగా ఉండటానికే ఎక్కువగా ఇష్టపడుతుండటం..మనుషుల కంటే బొమ్మలు, వస్తువుల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండటం ఎవరైనా పలకరించినా వెంటనే సమాధానం ఇవ్వకపోవటం? కళ్లలో కళ్లు పెట్టి చూడకపోతుండటం.. ముఖంలో భావోద్వేగాలేవీ చూపించకపోతుండటం స్పీచ్ థెరపీ, లాంగ్వేజ్ స్టిమ్యులేషన్:? ఒక పద్ధతి ప్రకారం ఉదయం నుంచి రాత్రి వరకూ పిల్లలతో మాట్లాడుతుండటం, సంభాషణా సామర్థ్యం పెరిగేలా చూడటం అవసరం. దీనికి స్పీచ్ థెరపీ దోహదం చేస్తుంది. కళ్లలో కళ్లు పెట్టి చూడటాన్ని అలవాటు చేసేందుకు శిక్షణ, అలాగే మలమూత్ర విసర్జన కోసం టాయ్ లెట్ ట్రైనింగ్ వంటివన్నీ పద్ధతి ప్రకారం నేర్పిస్తారు. క్రమేపీ స్థాయిలను పెంచుకుంటూ వెళతారు. దీంతో మెదడులో లోపం క్రమేపీ సర్దుకుంటుంటుంది.

# వెటనే పెన్షన్ల పంపిణీ చేయండి

## సిఎస్‌కు ఫోన్ చేసిన టిడిపి అధినేత బాబు



**అమరావతి,ఏప్రిల్2:** రాష్ట్రంలో తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు మంగళవారం సీఎస్‌కు టీడీపీ అధినేత ఫోన్ చేశారు. పెన్షన్ల పంపిణీపై ఎన్నికల సంఘం ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్న విషయాన్ని ప్రస్తావించారు. వృద్దులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయాల్సిన అసవరం ఉందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా వెంటనే పెన్షన్ పంపిణీ చేపట్టాలని వినతి చేశారు. ఎండల సమయంలో లబ్దిదారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ప్రధాన కార్యదర్శికి టీడీపీ అధినేత వివరించారు. సచివాలయం సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేపట్టలన్నారు. ఏ ఒక్క లబ్దిదారుడికీ ఇబ్బంది లేకుండా వెంటనే పంపిణీ పక్రియను చేపట్టాలని చంద్రబాబు ఫోన్‌లో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనాతోనూ చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. పెన్షన్‌ల విషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసేలా ప్రభుత్వానికి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్రం ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు. పెన్షన్‌ల విషయంలో వైసీపీ నేతలు, మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారంపైనా చర్యలు తీసుకోవాలి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వినతి చేశారు.

# జనసేనలో చేరిన నిమ్మక జయకృష్ణ

## పాలకొండ నుంచి పోటీ చేసే అవకాశం

**శ్రీకాకుళం,ఏప్రిల్2:** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నేత నిమ్మక జయకృష్ణ పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి 2014, 2019లో వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మరోసా ఈ ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని తహతహ లాడుతున్నారు. అటు కూటమి వైపు మాత్రం అభ్యర్థి ఎవరు అనేదే ఇంకా తేలలేదు. పాలకొండ నియోజకవర్గంలో ముందు నుంచి టిడిపి వర్సెస్ వైకాపా మధ్య ప్రధాన పోరు కొనసాగుతూ వచ్చింది. అదే సమయంలో తన తండ్రి మాజీ ఎమ్మెల్యే నిమ్మక గోపాలరావు చరిష్మాతో రాజకీయాల్లోకి వచ్చిన జయకృష్ణకు స్వపక్షంలో విపక్షంలా సొంత పార్టీ నాయకుల అసమ్మతి పోరు నెలకొంది. జయకృష్ణ నాయకత్వాన్ని కాదంటూ పార్టీలోని ఓ వర్గం సామాజిక కార్యకర్తగా ఉన్న పడాల భూదేవిని ప్రోత్సహిస్తూ వచ్చింది. టీడీపీ టికెట్‌ను ఆశిస్తూ భూదేవి నియోజకవర్గంలో జయకృష్ణకి పోటీగా పర్యటిస్తూ పలు కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. ఈ క్రమంలో సీటు జనసేన ఖాతాలోకి వెళ్లింది. జనసేనకు బలమైన అభ్యర్థి కొరత ఉండటంతో నిమ్మక జయకృష్ణ పవన్ కల్యాణ్‌తో చర్చలు జరిపి ఆ పార్టీలోకి చేరిపోయారు. టిక్కెట్ ఆయనకే ఖరారు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ అంశంపై పవన్ కల్యాణ్ సర్వే నిర్వహింపచేసినట్లుగా తెలుస్తోంది. పవన్ సమక్షంలో జనసేనలో చేరానని.. పాలకొండ నుంచి జనసేన తరపున పోటీ చేస్తానని వెల్లడించారు. ఈ విషయంలో పవన్ సానుకూలంగా ఉన్నారన్నారు. పాలకొండ ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్ కలిసి నియోజకవర్గాన్ని దోచేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ ఇద్దరిని కూటమి తరపున తరిమి కొడతామన్నారు నిమ్మక జయకృష్ణ. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల పొత్తులో భాగంగా అవనిగడ్డ, పాలకొండ స్థానాలు జనసేన పార్టీకి వెళ్లాయి. దీంతో గతంలో ఇక్కడి నుంచి టీడీపీ తరుపున పోటీ చేసిన మండలి బుద్ధప్రసాద్, నిమ్మక జయకృష్ణకు నిరాశ ఎదురైంది. దీంతో టీడీపీకి గుడ్ బై చెప్పిన ఇద్దరు నేతలు జనసేన కండువా కప్పుకున్నారు. అవనిగడ్డ, పాలకొండ స్థానాలలో పలువురు పేర్లతో జనసేన సర్వేలు చేయించింది. 21 స్థానాల్లోనూ కచ్చితంగా గెలవాలని పట్టుదలగా ఉన్న పవన్ కళ్యాణ్ టీడీపీ నేతలకే అవకాశం కల్పిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

## ఇచ్చిన ప్రతి హామీ అమలు పరుస్తా.. పశ్చిమ ఎమ్మెల్యే నాయినీ..

**వరంగల్,ఏప్రిల్2:** నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తాను శాయసక్తుల కృషి చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గం ఐదవ డివిజన్ లోని దాసరి వాడ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత బిఆర్ఎస్ ప్రభు త్వం మాదిరిగా మాటలు చెప్పడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నదని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో బిఆర్ఎస్‌తోనే మా పోట

## వరంగల్‌లో బిజెపికి అడ్రస్ లేదు - అందరినీ కలుపుకుని వెళతాను

## లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య వెల్లడి



**వరంగల్,ఏప్రిల్2:** లోక్‌సభ ఎన్నికల్లో తమకు బీఆర్ఎస్‌తోనే పోటీ అని, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పోటీలోనే లేదని, బీఆర్ఎస్ ఆరోపణలను పట్టించుకోమని వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ.. తనకు ఎంపీ టికెట్ రావడంపై కాంగ్రెస్‌లో ఎలాంటి అసంతృప్తి లేదని.. ఎన్నికల్లో అందరినీ కలుపుకుని వెళ్తామని స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్యం, విద్యపై దృష్టి పెడతామని, వరంగల్ సమస్యలపై పోరాడతామని కావ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను వరంగల్ అభ్యర్థిగా నిర్ణయించింది. సోమవారం జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆమె పేరును ఖరారు చేశారు. మొత్తం నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా.. కేవలం వరంగల్‌కు మాత్రమే ఖరారు చేసి మరో 3 స్థానాలను పెండింగ్‌లో పెట్టారు. కడియం కావ్య తొలుత వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక కాగా, ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు ఆ పార్టీకి ప్రతికూలంగా మారడంతో పోటీ నుంచి విరమించుకుని తండ్రితోపాటు కాంగ్రెస్‌లో చేరారు. కాగా.. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఖమ్మం నుంచి రెడ్డి వర్గానికి చెందిన నేతను ఎంపిక చేస్తే.. కరీంనగర్ నుంచి బీసీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దించే అవకాశాలున్నాయి. అయితే కరీంనగర్ నుంచి ఇప్పటివరకూ చర్చకు వచ్చిన బీసీ, రెడ్డి, వెలమ సామాజికవర్గాల నేతల పేర్లను సీఈసీ భేటీలో నేతలు తిరస్కరించినట్లు సమాచారం. దీంతో ఆ స్థానానికి బీసీ అభ్యర్థిని ఎంపిక చేసి గెలిపించే బాధ్యతను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పజెప్పాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కరీంనగర్‌కు బీసీ అభ్యర్థి ఖరారైతే.. ఖమ్మం నుంచి రెడ్డి సామాజికవర్గం నేతను అభ్యర్థిగా ఖరారు చేయడం ఖాయమని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఖమ్మం రేసు నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తన భార్య నందిని పేరును ఉపసంహరించుకున్నట్లు తెలిసింది. ఈ రీత్యా ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డినే ఖరారు చేసే అవకాశాలు లేకపోలేదని పార్టీ వర్గాలు తెలిపాయి.

# గజ్వేల్‌లో హరీష్‌ను నిలదీసిన జనం

## డబుల్ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని నిరసన

**సిద్ధిపేట,ఏప్రిల్2:** అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత బీఆర్ఎస్ నేతలపై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత పెరుగుతోంది. లోక్ సభ ఎన్నికల్లో పోటీచేయాలంటేనే కొన్ని చోట్ల బీఆర్ఎస్ నేతలు వెనకడుగు వేస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చు బీఆర్ఎస్ పై ఎంత వ్యతిరేకత కనిపిస్తోంది. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించాక చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి, వరంగల్ నుంచి కడియం కావ్య తప్పుకుని కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. తజాగా సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో మాజీ మంత్రి హరీశ్ రావుకు, మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట రామి రెడ్డికి నిరసన సెగ తగిలింది. ఇవాళ ఉదయం గజ్వేల్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో హరీష్ రావు ,మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. మీటింగ్ పూర్తయ్యాక బయటకు వస్తుండగా .. గజ్వేల్ లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇంతవరకు ఇవ్వలేదని హరీష్ రావును , ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గేటు బయట అడ్డుకున్నారు లబ్దిదారులు. గజ్వేల్ ఆర్డిఓ అధికారితో మాట్లాడి డబుల్ బెడ్ రూంలు ఇప్పిస్తానని లబ్దిదారులకు హామీ ఇచ్చారు హరీశ్ రావు.

# మోడీ అంటేనే దేశం... ఆయన నాయకత్వమే శరణ్యం

## - మరోమారు మోడీ ప్రధాని కావాలంటున్న జనం
## - జనగామ నియోజకవర్గంలో పర్యటించిన బూర

**సిద్దిపేట,ఏప్రిల్2:** మోదీ అంటే దేశం, ధర్మం, అభివృద్ధి అని భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో భారతదేశం అగ్రభాగాన నిలిచిందన్నారు. మోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దూర్, దూల్మిట్ట, వీర భైరన్ పల్లి గ్రామాల్లో భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భార్య భర్తలవి, రాజకీయ నాయకులవి, సినిమా వాళ్ళ ఫోన్లను ట్యాపింగ్ చేసి వినడమంత దౌర్భాగ్యం ఎక్కడా లేదన్నారు. బీఆర్ఎస్ ఢీల్లీలోనూ లేదని.. గల్లీలోనూ లేదన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్, కేటీఆర్ కు చర్లపల్లి జైలు పాలవ్వడం ఖాయమని బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ గురించి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. అది అభయ హస్తం కాదని.. భస్మాసుర హస్తమన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ కోతలు, నీళ్ల కష్టాలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లను అమలు చేయడానికి నిధులు లేవని.. డబ్బులూ లేవన్నారు. గతంలో భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు 9వేల కోట్లతో భువనగిరి, జనగామ,చేర్యాల లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నర్సయ్య గౌడ్ తెలిపారు. సెప్టెంబర్17 తెలంగాణ విమోచన దినంగా బీజేపీ ప్రకటించిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లతో మోదీ ప్రభుత్వం ఏర్పాటు కానుందన్నారు. ప్రధాన మంత్రి మోదీ, కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో వీర భైరాన్ పల్లిని పర్యాటక రంగగా అభివృద్ధి చేస్తామన్నారు.

# రాష్ట్రంలో బి టాక్స్ వసూళ్లు: బిజెపి ఎమ్మెల్యే

**హైదరాబాద్,ఏప్రిల్2:** కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నదని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బిల్లుల క్లియరెన్స్ కోసం బీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. బీ ట్యాక్స్ పేరుతో 8 నుంచి 9 శాతం కమీషన్ తీసుకుంటున్నారని విమర్శించారు. బీ ట్యాక్స్ అంటే భట్టి ట్యాక్స్ ఏమో నాకు తెలియదన్నారు. భూ కబ్జాలు చేసిన కేకే, రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరారు. హస్తం పార్టీలో చేరగానే వాళ్లు కడిగిన ముత్యాలు అయ్యారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు.

# పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం మార్గదర్శకాలు

## నేటినుంచి వృద్దులు, వికలాంగులకు ఇంటినుంచే పంపిణీ

**అమరావతి,ఏప్రిల్2:** పెన్షన్ల పంపిణీపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. బుధవారం నుంచి పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశించింది. దివ్యాంగులు, వృద్ధులు, వికలాంగులు, రోగులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మిగతా వారికి గ్రామ, వార్డు సచివాలయాల్లో పంపిణీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేసింది. మూడు రోజుల పాటు గ్రామ, వార్డు, సచివాలయాల్లో పంపిణీ చేయాలని సూచించింది.ఆ తర్వాత నేరుగా ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించింది. సచివాలయాల వెల్ఫేర్ సెక్రటరీలు, పంచాయతీ అధికారులకు పెన్షన్లు డ్రా చేసేందుకు, పంపిణీకి ఆథరైజేషన్ లెటర్లు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులకు ఆదేశించింది. కొద్దిసేపటి క్రితమే ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

# సీనియర్ నటుడు విశ్వేశ్వరరావు మృతి

**హైదరాబాద్,ఏప్రిల్2:** టాలీవుడ్ సీనియర్ నటుడు విశ్వేశ్వరరావు (62) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహాన్ని చెన్నై సమీపంలోని సిరుశేరులోని నివాసంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. బుధవారం నాడు ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. విశ్వేశ్వరరావు మరణ వార్తతో ఇండస్ట్రీ దిగ్భ్రాంతికి గురైంది. కాకినాడలో జన్మించిన విశ్వేశ్వరరావు బాల నటుడిగా కెరీర్ ప్రారంభించారు. తెలుగు, తమిళ చిత్రాల్లో హాస్యనటుడిగా గుర్తింపు పొందారు. ఆయన కెరీర్‌లో దాదాపు 350కి పైగా చిత్రాల్లో నటించారు. బాలనటుడిగానే 150 చిత్రాల్లో నటించడం విశేషం. సీనియర్ ఎన్టీఆర్, ఎంజీఆర్, చిరంజీవి, రజినీకాంత్, నాగార్జున, పవన్ కళ్యాణ్ ఇలా ఎంతోమంది స్టార్ హీరోలతో ఆయన నటించారు. ఆమె కథ, ముఠా మేస్త్రీ, బిగ్‌బాస్, ప్రెసిడెంట్ గారి పెళ్లాం, ఆయనకు ఇద్దరు, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, మెకానిక్ అల్లుడు, శివపుత్రుడు, శివాజీ వంటి చిత్రాలతో ఆయన గుర్తింపు

# ఇంటినుంచే ఓటుహక్కుపై అవగాహన

## వృద్దులకు ఓటేయడంపై చర్యలు అధికారులను ఆదేశించిన ఎన్నికల అధికారి మీనా



**శ్రీకాకుళం,ఏప్రిల్2:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా రాష్ట్రంలో ఇంటి వద్ద నుంచే ఓటు వేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పిస్తోంది. ఇంటి నుంచే ఓటింగ్ చేసే దానిపైనా, పోస్టల్ బ్యాలెట్ వినియోగంపైనా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. తొలిసారిగా అవకాశం కల్పిస్తున్న ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే వర్గాల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వారికి ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కలిగించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ ఎన్నికల్లో 85 ఏళ్లు దాటిన వృద్ధులు, 40 శాతానికిపైగా అంగవైకల్యం ఉన్నవాళ్లు పోలింగ్ స్టేషన్‌కు వచ్చిగానీ, ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ అండ్ హోం ఓటింగ్‌కు సన్నద్ధత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అధికారులతో సచివాలయం నుచి మీనా జిల్లాల ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశర చేశారు. ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే ముందుగా రిటర్నింగ్ ఆఫీసర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికే ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించనున్నట్టు ఎన్నికల అధికారి వెల్లడించారు. ఒకసారి ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం పొందితే వారు నేరుగా పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతారన్న విషయంపై ఓటర్లకు అవగాహన కలిగించాలని ఎన్నికల అధికారి అధికారులకు సూచించారు. ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే వవారి కోసం వీడియో గ్రాఫర్‌తో, ఐదుగురు సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు ముందుస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని మీనా అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వివిధ శాఖల ఉద్యోగులు, సర్వీసు ఓటర్లకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని వివరించారు. ఈ మేరకు జిల్లాల్లోని ఎన్నికల అధికారులు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ మేరకు ప్రతి రిటర్నింగ్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల కలెక్టర్లు హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్లకు తీసుకుంటున్న చర్యలను ఎన్నికల అధికారికి వివరించారు. ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పిస్తుండడం వల్ల ఎంతో మంది వృద్ధులకు మేలు కలుగుతుంది. ఇంటి నుంచి బయటకు అడుగుపెట్టలేని ఎంతో మంది ఓటింగ్ రోజు తీవ్ర ఇబ్బందులు పడి మరీ ఓటు వేస్తూ వస్తున్నారు. కొత్తగా తీసుకువస్తున్న ఈ విధానం వల్ల అటువంటి వృద్ధులు.. ఈ తరహా ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందడంతోపాటు సులభంగా ఓటును వినియోగించుకునే అవకాశం లభిస్తుంది. ఇటువంటి వృద్ధులు ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో కనీసం ఐదు నుంచి పది మంది, ఇంకా ఎక్కువ మంది ఉండే అవకాశముంది.

## సర్వాయి పాపన్న కి నివాళులు



**భువనగిరి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను గుర్తు చేసుకున్నారు. పాపన్న గౌడ్ పోరాట పటి మను, పౌరుషాన్ని కొనియాడారు. 300 సంవత్సరాల క్రితమే బహుజనుల రాజ్యం కోసం పోరాడిన ధీరుడు అని పొగిడారు. గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బాహుబలి అన్నారు.

అనంతరం పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హన్మాపురం గౌడ సంఘము అధ్యక్షులు రంగా స్వామి, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆముదాల రమేష్ గౌడ్, రంగ లక్ష్మయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, కొండలు గౌడ్, బూర్గు రమేష్ గౌడ్, మణికంఠ గౌడ్, అశోక్ గౌడ్, పలక బిక్షపతి గౌడ్, రమగొని వెంకటేష్ గౌడ్, జడల భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

## హన్మాపురం గ్రామ వాసికి రాచకొండ సిపి ప్రశంస, రివార్డు



**భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో రాచకొండ కమిషనర్ చేతుల మీదుగా రాజబొయిన శేఖర్ ప్రశంస పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన రాజబొయిన శేఖర్ భువనగిరి ప్రవేట్ బేకరీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన గత నెల 29న పుస్తెలతాడు చోరీ ఘటనలో పోలీసులకు నిందితుడు ఉపయోగించిన పల్సర్ బైక్, సాగర్ పుష్ప రాసి ఉన్న బ్యాక్ నెంబర్ ప్లేట్ సమాచారం ఇచ్చాడు. పోలీసులకు శేఖర్ ఇచ్చిన కీలక సమాచారంతోనే చోరీకి పాల్పడిన నిందితున్ని 24 గంటల లోపే అరెస్టు చేసి జైలుకి పంపించారు. చోరీ ఘటనలొ సమాచారం ఇచ్చిన శేఖర్ ను ప్రశంసిస్తూ జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర ప్రశంసిస్తూ, రివార్డు అందజేశారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసిన చామల



**భువనగిరి :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ల గురించి చర్చించారు. అన్ని వర్గాల ప్రజల అండ, పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తల సహాకారంతో భువనగిరి పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామన్నారు. అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సత్కరించారు.

## కొలిమిగుండ్ల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 2, :**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాల ఉద్యోగుల ద్వారా పింఛన్ లబ్ధిదారులకు వారి ఇంటి వద్దని పంపిణీ చేయాలని కోరుతూ టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, నాగార్జున రెడ్డి, వెంకట్రాముడు, ప్రసాద్ ఇంకా తదితరులు కలిసి ఎంపీడీవో సాయి కృష్ణకు వినతిపత్రాన్ని మంగళవారం నాడు అందజేశారు.

## మాదిగలకు ఎంపి సీట్లలో అన్యాయం జరగొద్దు

### మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

**హైదరాబాద్,ఏప్రిల్2:** కాంగ్రెస్ మాదిగలను దూరం చేసుకోవద్దని మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోందని.. రేవంత్ పాలనపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలన కొనసాగిస్తోందని చెప్పారు. మాదిగ సమాజం చాలా వెనకబాటులో ఉందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మాదిగలు కీలక పాత్ర పోషించారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు అన్యాయం జరిగిందని విమర్శలు వస్తున్నాయన్నారు. ఒక మాదిగ బిడ్డగా తనకు బాధగా ఉందని చెప్పారు.

# బీసీలంతా ఏకం కావాలి..

**మన సత్తా చాటాలి..**
**మెదక్ పార్లమెంట్ లో మన బిడ్డ కు అవకాశం వచ్చింది..**
**అందరం కలిసి కదులుదాం..**
**నీలం మధు ను గెలిపిద్దాం.**
**బీసీ సంఘం నేత, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య.**
**హైదరాబాదులో ఆర్ కృష్ణయ్యను కలిసిన నీలం మధు**



**పఠాన్ చేరు :**
బీసీలు అందరూ ఏకమై మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని జాతీయ బీసీ సంఘం నేత, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కోరారు. మంగళవారం హైదరాబాద్ లోని ఆర్ కృష్ణయ్య నివాసానికి విచ్చేసిన ఎంపీ అభ్యర్థి నీలం మధును ఆర్ కృష్ణయ్య గారు సాదరంగా స్వాగతించి అభినందించారు. ఎంపీ ఎన్నికల్లో పూర్తి సహాయ సహకారాలు అందించి, తనకు అండగా నిలవాలని ఆర్ కృష్ణయ్యను నీలం మధు అభ్యర్థించారు.
ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దశాబ్దాలుగా మెదక్ ప్రాంతంలో బీసీలకు అవకాశం దక్కలేదన్నారు. ఇప్పుడు బీసీ సామాజిక వర్గానికి చెందిన యువ నేత నీలం మదుకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అరుదైన అవకాశం రావడం హర్ష నియమన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలో 64శాతం బిసిల ఓట్లు ఉన్నాయని, ఏదైనా పార్టీ బీసీలకు టికెట్ ఇవ్వాలంటే భయపడతాయన్నారు. అలాంటిది బీసీల హక్కుల కోసం పోరాడుతున్నటువంటి యువనేత నీలం మదును గుర్తించిన కాంగ్రెస్ ఆధినాయకత్వానికి అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎంపీ ఎన్నికల్లో నీలం మదును గెలిపించుకుంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ వర్గాలను గెలిపించుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. బీసీ కులాలు, ఇతర అన్ని కులాల మద్దతుదారులు సానుభూతిపరులు ఐక్యమై మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుని పార్లమెంటుకు పంపించాలని కోరారు. మధును పార్లమెంటుకు పంపితే ఆయన మద్దతు తీసుకొని దేశవ్యాప్తంగా బీసీల హక్కుల కోసం పోరాడుతామని ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ముందుగా ఆర్ కృష్ణయ్య తో పాటు బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం నాయకులు సుధాకర్, నంద గోపాల్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వేముల రామకృష్ణ, తదితరులు నీలం మధును శాలువాలతో సన్మానించి, సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంనికి వ్యతిరేకంగా ఈనెల 5న "సత్యాగ్రహ దీక్ష"

### అమలు కానీ హామీలతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం - పడమటి జగన్మోహన్ రెడ్డి



**భువనగిరి :**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చ అధ్యక్షుడు పకీర్ రాజెందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కిసాన్ మోర్చ పదాదికారుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి మరియు జిల్లా కిసాన్ మోర్చ ఇంచార్జీ పట్నం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు, రైతులకు హామీలను కురిపించి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయటం లేదని విమర్శించారు. ప్రజలను, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా ఈనెల 5న జిల్లా కేంద్రంలో కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో "సత్యాగ్రహ దీక్ష"ను చేస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షకీ రైతులు, ప్రజలు మద్దతుస్తూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సెక్రటరీ చందా మహేందర్, కిసాన్ మోర్చ అధ్యక్షుడు పాండు రంగ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా సెక్రటరీ వల్దాస్ రాజ్ కాళభైరవ, బొల్లు నర్సిహ్మ, రాములు యాదవ్, కార్యదర్శి బండారి సత్యనారాయణ, సురెందర్ రెడ్డి, తానిషా గౌడ్, నాసబోయిన సాయి, జిల్లా కార్యవర్గ సభ్యులు యాదిరెడ్డి, అధికార ప్రతినిధి క్రిష్ణ రెడ్డి, కొడారి వెంకటేష్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు మానక్యంరెడ్డి పాల్గొన్నారు.

# ఎపిలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

**కడప నుంచి షర్మిల పోటీ ఖాయం**
**కాకినాడలో పల్లం రాజు..రాజండ్రిలో రుద్రరాజు**
**బాపట్ల నుంచి మాజీ ఎంపి జెడి శీలం**
**5 పార్లమెంట్, 114 అసెంబ్లీ స్థానాల ప్రకటన**



**న్యూఢిల్లీ,ఏప్రిల్2:** ఏపీలో 5 పార్లమెంటు, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. లోక్‌సభ బరిలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉండనున్నారు. కడప పార్లమెంటు స్థానం నుంచి పోటీలో షర్మిల పోటీ చేస్తారు. కాకినాడ స్థానం నుంచి కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లం రాజు, రాజమండ్రి స్థానం నుంచి పిసిసి మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు, బాపట్ల స్థానం నుంచి కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, కర్నూలు నుంచి రాంపుల్లయ్య యాదవ్ అభ్యర్థిత్వాలు ఖరారయ్యాయి. అలాగే 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఆర్థర్ నందికొట్కూరు నుంచి..ఎలీజా చింతలపూడి నుంచి సిట్టింగ్ స్థానాల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఎక్కువ మంది కొత్త వారే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. కొన్ని చోట్ల ప్రముఖ నేతలు ఎవరైనా పోటీ చేయాడానికి ఆసక్తి చూపిస్తే వారికి అవకాశం కల్పించారు. కొత్తంగా 175స్థానాలకు గాను 114 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. శక్తివంచన లేకుండా ప్రయత్నించే వారికే టిక్కెట్లు దక్కినట్లుగా తెలుస్తోంది.ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడిన తర్వాత ఆ పార్టీ పోటీ చేస్తుందా లేదా అన్నదానిపై పెద్దగా ఎవరు ఆసక్తి చూపించలేదు.కానీ ఈ సారి షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ గా బాధ్యతలు తీసుకోవడంతో పాటు రాష్ట్రం మొత్తం విస్తృతంగా పర్యటించడంతో.. మంచి ఓటు బ్యాంక్ సాధిస్తుందన్న నమ్మకంతో కాంగ్రెస్ శ్రేణుల యాక్టివ్ అవుతున్నాయి. షర్మిల స్వయంగా లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. పులివెందుల అసెంబ్లీ స్థానం నుంచి ఎవరు పోటీ చేస్తారన్న దానిపై స్పష్టత లేదు. తొలి జాబితాలో పులివెందులకు ఎవరి పేరూ ఖరారు చేయలేదు. వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె లేకపోతే ఆమె తల్లి ఎన్నికల్ల పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. కానీ? ఇంత వరకు ఖరారు కాలేదు., వారు నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. వైఎస్ సునీత పోటీకి అంగీకరిస్తే ఆమె పోటీ చేసే అవకాశం ఉంది. అయితే తమ టా÷–గ్గ÷ట్ అవినాష్ రెడ్డి అని..ఆయనను ఓడించడమే లక్ష్యమని సునీతారెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలో పులివెందులలో పోటీ చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టతలేదు. అయితే లోక్ సభకు షర్మిల పోటీ చేస్తున్నందున.. పులివెందుల నుంచి కూడా వైఎస్ కుటుంబం నుంచే ఒకరు పోటీ చేయడం ఖాయమన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆ అభ్యర్థి ఎవరనేది.. మరో వారం రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. షర్మిల, అవినాష్ రెడ్డి మధ్య గట్టి పోటీ జరగం ఖాయంగా కనిపిస్తోంది.

# నా అనుకున్న వాళ్లను నాశనం చేశాడు

**హత్యా రాజకీయాలను ప్రోత్సహించాడు**
**ఇప్పుడున్న జగన్ నా అన్న కాడు**
**వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్2:** నా అనుకున్న వాళ్లందరినీ సీఎం జగన్ నాశనం చేశాడని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తాజాగా సీఎం జగన్ మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. హత్యా రాజకీయాలను ప్రోత్సాహించాడని కుండబద్దలు కొట్టారు. ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు గాను కాంగ్రెస్ అధిష్ఠానం తొలి అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన కొద్దిసేపటి తర్వాత ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తాను కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలబడుతున్నానని, ఈ నిర్ణయం తనకు సులువైంది కాదని అన్నారు. ఈ నిర్ణయం తన కుటుంబాన్ని చీలుస్తుందని, వైఎస్సార్ అభిమానుల్ని గందరగోళంలో పడేలా చేస్తుందని, అయినా తప్పనిసరి పరిస్థితుల్లో కడప ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దిగాల్సి వస్తోందని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి తన అన్న అని, ఆయనంటే తనకు ద్వేషం లేదని, గత ఎన్నికల సమయంలో తనని చెల్లే కాదు బిడ్డ అని పిలిచాడని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ.. సీఎం అయ్యాక జగన్ మారిపోయాడని, ఇప్పుడున్న జగన్ తనకు పరిచయడం లేదని బాంబ్ పేల్చారు. వివేకాను హత్య చేసిన వారికే కడపలో ఎంపీ అభ్యర్థిగా సీట్ ఇచ్చాడని, ఇది తెలిసి తాను తట్టుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేసిన వాళ్లకు శిక్ష విధించలేదని.. చేసిన వాళ్లు, చేయించిన వాళ్లు తప్పించుకొని తిరుగుతున్నారని ఉద్ఘాటించారు. అన్ని సాక్ష్యాలు ఉన్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అధికారం వాడుకొని, జగనే వాళ్లని రక్షిస్తున్నాడని ఆరోపణలు గుప్పించారు. అవినాష్ రెడ్డిని వెనకేసుకు వస్తున్నాడని, మళ్లీ అతనికే సీట్ ఇచ్చాడని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రక్తంలో మునిగిపోయిందని, వివేకా హత్యను రాజకీయం కోసం వాడుకున్నారని, ఈ విషయం తమకు చాలా ఆలస్యంగా అర్థం అయ్యిందని పేర్కొన్నారు. చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేసిన వాళ్లకే జగన్ .. కడప ఎంపీ టికెట్ ఇచ్చారని షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసే లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులను అధిష్ఠానం ప్రకటించిన అనంతరం ఇడుపులపాయలో ఆమె మీడియాతో మాట్లాడారు. మా చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేసిన వాళ్లను, చేయించిన వాళ్లను జగన్ వెనకేసుకొస్తున్నారు. హంతకులు తప్పించుకొని తిరుగుతున్నా శిక్ష పడకుండా జగన్ వారిని కాపాడుతున్నారు. చిన్నాన్నను హత్య చేయించిన అవినాష్ రెడ్డికి జగన్ వైకాపా టికెట్ ఇవ్వడం తట్టుకోలేక పోయానన్నారు. వైఎస్సార్, వివేకా రామ–లక్ష్మణుడి లా ఉండేవాళ్లని.. తనని ఎంపీగా చూడాలన్నదే వివేకా ఆఖరి కోరిక అని షర్మిల పేర్కొన్నారు. తనని ఎంపీగా ఉండమని ఎందుకు అడిగారో ఆనాడు అర్థం కాలేదని, ఇవాళ అర్థం అయ్యిందని చెప్పారు. న్యాయం కోసం సునీత గడప గడపకు తిరుగుతున్నారని, న్యాయం కోసం ఆమె ఎక్కని మెట్టు లేదని అన్నారు. తాను హత్యా రాజకీయాలకు పూర్తి విరుద్ధమని పునరుద్ఘాటించారు. ఒక హంతకుడు పార్లమెంట్ మెట్టు ఎక్కకూడదనే తాను కడప ఎంపీగా బరిలోకి దిగుతున్నానని వివరణ ఇచ్చారు. ఒక్క అవకాశం అని చెప్పి రాష్టాన్ని ముంచారని.. రాజన్న రాజ్యమని చెప్పి రాక్షస రాజ్యం తెచ్చాడని తూర్పారపట్టారు. ఒక్క ఛాన్స్ ఇస్తే.. రాష్టాన్ని అప్పుల కుప్ప చేశాడని కడిగిపారేశారు. మద్యం ఏరులై పాలించాడని నిప్పులు చెరిగారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించి, వారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు.

# గీతగోవిందంలా బ్లాక్‌బస్టర్ కావాలి

## ఫ్యామిలీ స్టార్ మూవీ ప్రీరిలీజ్ వేడుకల్లో దిల్ రాజు



విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ , నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. 'ఫ్యామిలీ స్టార్' సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ఫ్యామిలీ స్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్ గా కనిపిస్తోంది. పాటలు, ట్రైలర్ మీరు చూశారు మీ అందరికీ నచ్చింది. అందుకే మీలోనూ ఆ హ్యాపీనెస్ కనిపిస్తోంది. పరశురామ్ ఈ కథ చెప్పగానే అందులోని పాయింట్ నన్ను ఎగ్జైట్ చేసింది. స్టోరీని డెవలప్ చేశాక మేమంతా ఇంప్రెస్ అయ్యాం. విజయ్, పరశురామ్ కలిసి గీత గోవిందం లాంటి బ్లాక్ బస్టర్ చేశారు. ఈ సినిమా కూడా వాళ్ల కాంబినేషన్ లో సక్సెస్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. ఫ్యామిలీ స్టార్ కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముక లాంటిది. విజయ్ నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, ÷ట్ చేస్తాడు, ఫ్యామిలీ కోసం ఆలోచిస్తాడు, అమ్మాయిని ప్రేమిస్తాడు, ఆమెను ద్వేషిస్తాడు, రొమాన్స్ చేస్తాడు..ఇలా అన్ని షేడ్స్ హీరో క్యారెక్టర్ లో ఉన్నాయి. విజయ్ ఈ సినిమాలో 360 డిగ్రీస్ క్యారెక్టర్ చేశాడని చెప్పవచ్చు. ఇది కేవలం ఫ్యామిలీ స్టోరీ మాత్రమే కాదు లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 30 పర్సెంట్ ఫ్యామిలీ స్టోరీ, 70 పర్సెంట్ లవ్ స్టోరీ ఉంటుంది. మృణాల్ లక్కీ హీరోయిన్. సీతారామం, హాయ్ నాన్న సక్సెస్ తర్వాత ఫ్యామిలీ స్టార్ తో ఆమె హ్యాట్రిక్ అందుకోబోతోంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడుతున్నాడు. ఇప్పుడు కూడా డబ్బింగ్, మిక్సింగ్ వర్క్స్ చేయిస్తున్నాడు. మా సంస్థలో విజయ్ తో తను చేస్తున్న సినిమాను సక్సెస్ చేయాలనే తపన పరశురామ్ లో ఉంది. ఈ సినిమాకు పనిచేసిన టెక్నికల్ టీమ్ కూడా ఎంతో ఇన్వాల్వ్ అయ్యింది. సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, ఎడిటర్ మార్తాండ్ వెంకటేష్, ఆర్ట్ ఏఎస్ ప్రకాష్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుందర్..ఇలా వీళ్లంతా తమ బెస్ట్ ఇచ్చారు. మా సంస్థలో ఎన్నో ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ వచ్చాయి. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ విషయంలో నా గురి తప్పలేదు. ఒక్క శ్రీనివాస కల్యాణం సినిమా మాత్రమే అనుకున్నంత ఫలితం రాలేదు. మన ఇండియన్ కల్చర్ లోనే ఫ్యామిలీ అంటే మనకొక విడదీయని అనుబంధం ఉంటుంది. అలాంటి కుటుంబానికి తను అండగా నిలబడి అభివృద్ధిలోకి తీసుకొచ్చేవారు ఎందరో ఉంటారు. అలాంటి వారంతా ఫ్యామిలీస్టార్స్ అని చెప్పడమే ఈ సినిమా ఉద్దేశం. అమెరికా లాగ మనం పదహారేళ్లకు పిల్లల్ని వారి దారిన వారిని వదిలేయం. రెండు మూడు తరాలు కలిసి ఉంటాయి. ఆ ఫ్యామిలీ వ్యాల్యూస్ ఈ సినిమాలో కనిపిస్తాయి. ఏప్రిల్ 5 నాకు ఎంతో స్పెషల్. ఆ రోజుతో దిల్ సినిమా రిలీజ్ తో నేను రాజు నుంచి దిల్ రాజు అయ్యాను. అప్పటి నుంచి మొన్నటి బలగం సినిమా వరకు మీరూ, ప్రేక్షకులూ ఎంతో సపోర్ట్ చేశారు. ఆ సపోర్ట్ ఇకపైనా కొనసాగాలి. మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యులతో ఒక గెట్ టు గెదర్ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే మీడియా మిత్రుల ఫ్యామిలీస్ కోసం ఫ్యామిలీ స్టార్ స్పెషల్ షో అరేంజ్ చేస్తున్నాం. సినిమా ప్రమోషన్ లో భాగంగా ఎనర్జిటిక్ గా పాటలు పాడుతున్నా, డ్యాన్సులు చేస్తున్నా. అంతేగానీ స్క్రీన్ మీద నటించే ఆలోచన లేదు. విజయ్ హీరోగా మా సంస్థలో ఓ భారీ పాన్ ఇండియా మూవీ ఉంటుంది. దానికి స్క్రిప్ట్ రెడీ అయ్యింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కు టైమ్ పట్టేలా ఉంది. అదంతా పూర్తయ్యాక ఆ మూవీ తప్పకుండా సెట్స్ మీదకు తీసుకెళ్తాం. విజయ్ ప్రొడ్యూసర్స్ గురించి ఆలోచించే హీరో. అందుకే అతనితో మరో రెండు సినిమాలు చేయబోతున్నా. అన్నారు.

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ - సీతారామం సినిమాకు వర్క్ చేస్తున్నప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో నాకు ఇంత గొప్ప కెరీర్ ఉంటుందని అనుకోలేదు. సీతారామం తర్వాత హాయ్ నాన్న వంటి మంచి స్క్రిప్ట్ దొరికింది. ఈ రెండు సినిమాల తర్వాత నేను చేసే సినిమాల స్పెషల్ గా ఉండాలని అనుకున్నా.

అలాంటి స్పెషల్ స్క్రిప్ట్ ను పరశురామ్ గారు నెరేట్ చేశారు. గోవర్థన్, ఇందూ, బామ్మ ఇతర క్యారెక్టర్స్ మధ్య బ్యూటిఫుల్ గా స్టోరీ ఉంటుంది.

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..- మనకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి నేనున్నా అని ధైర్యం చెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్. మా కుటుంబంలో మా నాన్న ఫ్యామిలీ స్టార్. డైరెక్టర్ పరశురామ్ ఈ కథ చెప్పినప్పుడు ఆయన లైఫ్ లోని అనుభవాలను ఊహించుకుంటూ చెప్పాడు. కథ వింటున్నప్పుడు మాత్రం నాకు మా నాన్న గుర్తొచ్చాడు. ఫ్యామిలీ కోసం ఆయన పడిన తపన గుర్తుకువచ్చింది. అందుకే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ కు గోవర్ధన్ అనే పేరు పెట్టమని చెప్పాను. ఎందుకంటే ఆ పేరు పెట్టుకున్న తర్వాత ఎమోషన్స్ పలికించడం సులువు అవుతుంది. ఆయన ఎలా ఫ్యామిలీ కోసం పనిచేసేవారో గుర్తుకువస్తుంటుంది. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ రిలీజ్ అవుతోంది. ఏప్రిల్ 8న నాన్న బర్త్ డే. ఈ సినిమా విషయంలో ఆయన గర్వపడతారని ఆశిస్తున్నానని అన్నారు.


## కొత్త లుక్స్‌లో మహేశ్ బాబు

### రాజమౌళి సినిమా కోసమేనా అంటూ కామెంట్స్



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సెలబ్రిటీల్లో స్టార్ హీరో మహేశ్ బాబు ఒకరు. తాజాగా ఆయన షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇటీవలే 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ప్రస్తుతం తదుపరి సినిమా షూట్ కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్టైలిష్ లుక్‌లో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. వాటిని చూసిన ఫ్యాన్స్ రాజమౌళి సినిమా కోసమేనా ఈ లుక్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. దీంతో ఎస్ఎస్ఎంబి 29 హ్యాష్ట్యాగ్ ట్రెండింగ్లోకి వచ్చింది. మరోవైపు మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో వార్త కూడా షేర్ అవుతోంది. దీనికి రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'నాకు, రాజమౌళికి దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్ నవలలు చాలా ఇష్టం. ఆయన రాసిన చాలా పుస్తకాలు చదివాం. వాటి ఆధారంగా ఈ సినిమా స్క్రిప్ట్‌లో కొన్ని సన్నివేశాలు రాశాం' అని అన్నారు. దీంతో మహేశ్ ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. యాక్షన్ మూవీ కావడంతో ఈ సినిమాకు ఎక్కువ రోజులు ప్రీ-ప్రొడక్షన్ వర్క్ చేస్తోన్నారు. సినిమా కథకు తగినవిధంగా పాత్రలు, వాటి స్కెచ్‌లను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే కథా నేపథ్యానికి సంబంధించిన సెట్స్ డిజైన్ పైనా కసరత్తు చేస్తున్నట్లు టాక్. ఇక ఈ సినిమాలో మహేశ్ ఎనిమిది లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించి స్కెచ్‌లు పూర్తయ్యాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి.గుంటూరు కారం'చిత్రంతో అలరించిన సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళితో ÷ూఓః29 సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మహేష్‌పై ఫొటో షూట్ కూడా జరిగింది. త్వరలో షూటింగ్ మొదలవుతుందని ఇటీవల మహేశ్ ఓ వేదికపై వెల్లడించారు.

## కిరణ్ అబ్బవరంతో హనుమాన్ ఏకర్స్ మూవీ ?



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఆయన హీరోగా వచ్చిన గత సినిమాలేవి ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. చివరగా ఆయన హీరోగా వచ్చిన మూవీ రూల్స్ రంజన్. తమిళ దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. నిజానికి ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకున్నాడు కిరణ్ కానీ, రిజల్ట్ మాత్రం మారలేదు. ఈ సినిమా విడుదలై ఆరు నెలలు గడుస్తున్నా మరో సినిమాను ప్రకటించలేదు కిరణ్. అయితే తాజాగా కిరణ్ అబ్బవరం సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హనుమాన్ మేకర్స్ అప్పట్లో కిరణ్ అబ్బవరంతో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి. ప్రీ ఇండిపెండెన్స్ బ్యాక్డ్రాప్ లో రానున్న ఈ సినిమాను భారీ తెరకెక్కించనున్నారు అనే టాక్ నడిచింది. కానీ, ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ సినిమా ఉంటుందా? ఉండదా? అనే అనుమానాలు తలెత్తుతు న్నాయి. ఇక హను మాన్ మేకర్స్ విషయానికి వస్తే.. ప్రస్తుతం వారి చేతుల్లో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వాటిలో హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్, అధీర సినిమాలు ఉన్నాయి. వీటితోపాటు మెగా హీరో సాయిధరమ్ తేజ్, నితిన్ లతో కూడా వరుస సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. దీంతో ఇప్పట్లో కిరణ్ అబ్బవరం సినిమా ఉండకపోవచ్చు అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## మాస్ జాతర షురూ.. పుష్ప 2 అప్డేట్ వచ్చేసింది


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ మూవీ పుష్ప.. ది రూల్ సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా




తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ పుష్పరాజ్ కాలి పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ ప్రకటనతో బన్నీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న సీక్వెల్ ప్రాజెక్టులో కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. శ్రీవల్లిగా డీగ్లామరైజ్‌డ్ రోల్‌లో కనిపించనుంది . పార్టు 2లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మరోసారి ఫస్ట్ పార్టును మించిపోయేలా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఇన్ సైడ్ టాక్.



## వెంకటేశ్-అనిల్ రావిపూడి సినిమా లాంచ్ టైం ఫిక్స్..!



టాలీవుడ్‌లో తన కామిక్ స్టైలిష్ యాక్టింగ్‌తో అదరగొట్టే యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు వెంకటేశ్ ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో ఎఫ్2, ఎఫ్ 3 సినిమాల్లో నటించాడని తెలిసిందే. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి హిట్‌గా నిలిచాయి. ఇక వెంకటేశ్ రీసెంట్ మూవీ సైంధవ్ భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద పూర్ టాక్ తెచ్చుకుంది. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయింది.ఇదిలా ఉంటే వెంకీ కొత్త సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తుంది. అనిల్ రావిపూడి తో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడు వెంకీ.

ఈ ప్రాజెక్ట్ ఉగాది సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా లాంఛ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందించబోతున్నాడు. కాగా లాంఛింగ్ సెర్మనీపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.కామిక్ స్టైల్ ఉన్న దర్శకుడు అనిల్ రావిపూడి. కామిక్ స్టైల్‌తో అలరించే అనిల్ రావిపూడి-వెంకటేశ్ కలిసి ఓ సినిమా చేస్తే ఎలా ఉంటుందో మరికొన్ని రోజులు ఆగితే తెలిసే అవకాశమున్నట్టు టాలీవుడ్ సమాచారం.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com